నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
మంగళవారం | 01 ఏప్రిల్ 2025 | www.navatelangana.com

రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రంజాన్ పర్వదినాన్ని పరిస్కరించుకొని సోమవారం హుస్నాబాద్ పట్టణంలో మంత్రి పొన్నం ప్రభాకర్ రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు. ముస్లిం స్నేహితుల నివాసాలకు వెళ్ళి ఆప్యాయంగా గడిపారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ ఎండి హాసన్, హుస్నాబాద్ 10 టీవీ రిపోర్టర్ సాజిద్, ఉపాధ్యాయుడు సర్దార్ నివాసాలకు వెళ్ళి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. వారికి స్వీట్లు తినిపించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. దీంతో కుటుంబ సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి , సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, సిత్తారి రవీందర్ పద్మ, కాంగ్రెస్ పట్టణ మాజీ అధ్యక్షులు అక్కు శ్రీనివాస్, అక్కన్నపేట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్జున్ పట్లలో జోరుగా ఇసుక అక్రమ రవాణా

- పట్టించుకోని రెవెన్యూ పోలీస్ అధికారులు



నవతెలంగాణ-మద్దూరు

చేర్యాల మండలంలోని అర్జున పట్ల, గ్రామంలో విచ్చలవిడిగా రాత్రి అనక పగలనక ఇసుక అక్రమ జోరుగా సాగుతుంది. ఇసుక వ్యాపారం చేసుకునే వారు జోరుగా ఇసుక రవాణా చేస్తూ మూడు పువ్వులు ఆరు కాయలుగా వారి వ్యాపారాన్ని సాగించుకుంటున్నారు. అర్జున్ పట్ల, గ్రామంలో అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాను అరికట్టాల్సిన రెవెన్యూ, పోలీస్, అధికారులు నిమ్మకు నీరు ఎత్తన్నట్లు వ్యవహరిస్తున్నారు. రెవెన్యూ పోలీస్ అధికారుల అండదండలతోటే గ్రామంలో జోరుగా ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

మైనార్టీల అభివృద్ధి కేసీఆర్ పాలనలోనే..

- మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు



నవతెలంగాణ-సిద్ధిపేట

గత 10 యేండ్లలో హిందువుల అభ్యున్నత కోసం ఏ విధంగా కేసీఆర్ పాటుపడ్డారో మైనారిటీల అభ్యున్నత కోసం కేసీఆర్ అంతే పాటుపడ్డారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలోని గద్ద బొమ్మ వద్ద ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు ఎమ్మెల్యే తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుసేన్, కౌన్సిలర్‌లను ఆ లింగనము చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంజాన్ పండుగ హిందూ, ముస్లిం అనే భేదాభిప్రాయాలు లేకుండా పండగ చేసుకుంటారని, నిన్న ఉగాది పండుగ రోజు ముస్లింలు హిందువుల ఇండ్లలోకి వచ్చి బక్షాలు తిన్నారని అన్నారు. కొంతమంది కొన్ని శక్తులు రెచ్చగొట్టేటటువంటి ప్రయత్నం చేస్తున్నప్పటికీ, అందరూ ఓపికతో, శాంతితో, సౌభాగ్యంతో కలిసి మెలసి ఈ దేశ, రాష్ట్ర అభివృద్ధి కోసం సోదర భావంతో అందరం కలిసి కృషి చేయాలని కోరుకుంటూ, ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

కొనుగోలు కేంద్రాల్లేకా దళారులకు విక్రయాలు



నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలో కొనుగోలు కేంద్రాల్లేకా రైతు తను పండించిన మొక్కజొన్న ధాన్యాన్ని దళారులకు విక్రయించాడు. ఈ చిత్రం సోమవారం మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో 'నవతెలంగాణ'కు కన్పించింది. క్వింటాల్ మొక్కజొన్న ధాన్యానికి రూ.2150 ధర చొప్పున మధ్య దళారులు కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం త్వరితగతిన మద్దతు ధర కల్పించి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలేర్పాటు చేస్తే కొంతమేర ఆర్థికంగా ప్రయోజనం చేకూరనుందని రైతులు వాపోతున్నారు.

ప్రయాణికుల సర్వే



నవతెలంగాణ-సిద్ధిపేట

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆదేశానుసారంగా " ప్రయాణికుల సర్వే " కార్యక్రమంలో భాగంగా స్థానిక న్యూ బస్టాండ్ , మాద్రస్ బస్టాండ్ లో సర్వే నిర్వహించినట్లు డిపో మేనేజర్ రఘు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్యూటీ రీజినల్ మేనేజర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ప్రయాణికుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోఅసిస్టెంట్ డిపో మేనేజర్ మహేశ్వరి, సిబ్బంది బాలకిషన్, రవీందర్, రాజేందర్, ఎల్లయ్య, శ్రీనివాస్, పి పి రెడ్డి, అశోక్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షునికి సన్మానం



నవతెలంగాణ-చేర్యాల : చేర్యాల మున్సిఫ్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన ఆరెళ్ల వీర మల్లయ్య గౌడ్‌ను చేర్యాల పట్టణ కేంద్రంలోని ఆయన నివాసంలో సోమవారం వీరన్న పేట గ్రామ మాజీ సర్పంచ్ కొండ పాక బిక్షపతి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా కొండపాక బిక్షపతి మాట్లాడుతూ.. వీరమల్లయ్య గతంలో జనగామలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా, జనగామ జిల్లా కోర్టు ఇన్చార్జి పీపీగా పనిచేసి న్యాయపరంగా ఎన్నో సేవలు అందించారని, చేర్యాల్లో మున్సిఫ్ కోర్టు ఏర్పాటు కోసం కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వీరన్నపేట గ్రామ అధ్యక్షులు సూర్న శ్రీకాంత్, ఆరెళ్ల హరి రాములు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండాపురం మధు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెద్దింటి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రాల నేపంతో వ్యక్తిపై దాడి

నిందితులు రిమాండ్‌కు తరలింపు

నవతెలంగాణ-రాయపోల్ : మంత్రాల నెపంతో ఓ వ్యక్తిపై దాడి చేసిన కేసులో 9 మంది నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని బేగంపేట ఎస్ఐ మహిపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎల్కల్ గ్రామానికి చెందిన తిరుడి ఆంజనేయులు మంత్రాలు చేస్తున్నాడని అదే గ్రామానికి చెందిన దోనపల్లి ప్రవీణ్ కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ నెల 29న రాత్రి ప్రవీణ్‌తో పాటు పలువురు సమీప బంధువులు తిరుడి ఆంజనేయులపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఈ మేరకు ఆంజనేయులు భార్య జ్యోతి బేగంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆంజనేయులుపై దాడి చేసిన 9 మందిపై కేసులు నమోదు చేశామని ఎస్సై తెలిపారు. దాడి కేసులో నిందితులైన దోనపల్లి ప్రవీణ్, దోనపల్లి రాజు, దోనపల్లి లక్ష్మి, కాస బిక్షపతి, కాస యాదగిరి, కాస రాజు, కాస నవీన్, కాస కరుణాకర్, అరికెల జైపాల్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించామని ఎస్సై పేర్కొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

-ఐదుగురి అరెస్ట్, రూ.7,940 స్వాధీనం



నవతెలంగాణ-సిద్ధిపేటఅర్బన్

పేకాట స్థావరంపై దాడి చేసి ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేయడంతో పాటు, రూ.7,940లు నగదు, 05 మొబైల్ ఫోన్లు, 03 బైక్ లను స్వాధీనం చేసుకున్నట్లు సిద్ధిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్సాన్ పల్లి గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారంతో, త్రీ టౌన్ పోలీసులతో కలసి వెళ్లి రైడ్ చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకోగా, మరో ఇద్దరు పారిపోయినట్లు తెలిపారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్ధిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు.

ఇంటి పన్ను రూ4.01 కోట్లు వసూలు



నవతెలంగాణ-గజ్వేల్

ఆర్థిక సంవత్సరం 2024-25 సంబంధించిన ఇంటి పన్ను రూ.4.81 కోట్ల డిమాండ్‌కు, గాను మార్చి 31 వరకు 82.5 శాతం మేరకు రూ. 4.01 కోట్లు వసూలు చేసినట్లు కమీషనర్ గోల్కొండ నర్సయ్యా తెలిపారు. అదేవిధంగా గత ఆర్థిక సం.2023-24 ఇంటి పన్ను డిమాండ్ రూ.4.47 కోట్లకు గాను 87.5 శాతం రూ.3.96 కోట్లు వసూలు చేశామన్నారు. పన్ను సకాలంలో చెల్లించిన పట్టణ ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తదనంతరం రెవెన్యూ ఆర్వోను, ఆర్ఐలను, బిల్ కలెక్టర్లను, వార్డ్ ఆఫీసర్లకు సహాయక సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలి

- విద్యార్థులపై లాఠీ చార్జ్ చేసిన పోలీస్‌లను తక్షణమే సస్పెండ్ చేయాలి
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దిష్టి బొమ్మ దహనం









నవతెలంగాణ-సంగారెడ్డి/సిద్ధిపేట/గజ్వేల్/చేర్యాల

సంగారెడ్డిలో.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో అప్రజస్వామికంగా అరెస్ట్ చేసిన విద్యార్థులను తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్ డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో సోమవారం జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్ పాల్గొని మాట్లాడారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూముల వేలం అమ్మకానికి ఇచ్చిన సర్క్యూలర్‌ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రజాస్వామ్యబద్ధంగా శాంతియుతంగా ఆందోళన చేపట్టారన్నారు. అక్రమంగా విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జి చేసి, అరెస్టు చేశారన్నారు. విద్యార్థులపై లాఠీ చార్జ్ చేసిన పోలీస్‌లను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. భూముల వేలం సర్క్యులర్ వెనక్కి తీసుకొని ఎడల రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి లోకాన్ని సమీకరించి రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయం కార్యదర్శి డి.కిరణ్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజేష్, మహేష్, జిల్లా కమిటీ సభ్యులు హరీష్, అర్జున్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

సిద్ధిపేటలో.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భూముల వేలం వెయ్యడాన్ని నిరసించిన విద్యార్థులను అరెస్టు చేయడం సిగ్గుచేటు అని, వెంటనే విద్యార్థులకు విడిచి పెట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బత్తుల అభిషేక్ భాను డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని గత ప్రభుత్వం ప్రజాస్వా మ్యాన్ని లేకుండా చేసిందని, నియంతృత్వాన్ని, అహంకారాన్ని ప్రదర్శించిందని ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు అంతకంటే ఎక్కువగా తెలంగాణ రాష్ట్రంలో నిర్బంధాన్ని, అహంకారన్ని ప్రదర్శిస్తున్నారని అన్నా రు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూములని కర్పొరేట్ సంస్థలకు వేలం వేయాలనే నిర్ణయాన్ని తీసుకున్నారని, ఈ నిర్ణ యాన్ని వ్యతిరేకిస్తూ గత పది రోజులుగా విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారని, ఈ ఆందో ళనలు చేస్తున్న విద్యార్థుల పట్ల, అలాగే యూని వర్సిటీ భూములు తీసుకోవద్దని డిమాండ్ చేస్తున్న సమాజం పట్ల అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబులు వాఖ్యలు చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు బలగాలను దింపి, బారీగేట్లను ఏర్పాటు చేసి విద్యార్థులను భయాందోళనల నడుమ అరెస్టు చేశారని అన్నారు. వెంటనే అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థి సంఘాల నేతలను, విద్యార్థులను విడిచిపెట్టాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సీఎం ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నవదీప్, ప్రవీ ణ్ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో.. నియంతలాగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి నిర్బంధాన్ని ప్రయోగిస్తూ అక్రమ అరెస్టులు చేస్తే ఊరుకునేది లేదని ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుడారు. అరెస్టైన వారిలో ఎస్ఎఫ్ హెచ్సీ యూ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు లెనిన్, పంకజ్ నాయకులు మోహిత్, అనన్య, అభయ్ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి నిహాద్ తది తరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సాగర్, స్వా మి, రాజు ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

చేర్యాలలో.. హైదరాబాద్ సెంట్రల్ యూనివ ర్సిటీలో అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన విద్యార్థులను విడు దల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వ ర్యంలో సోమవారం మండల కేంద్రంలోని పాత బస్ స్టాండ్ వద్ద జాతీయ రహదారిపై రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం భరత్ కుమార్ మాట్లాగడారుఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు లెనిన్ రాజ్, సంజు, రాజు, భరత్, చరణ్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పండగ రోజుల్లోనూ నీటి కటకట

- ఆదిత్యనగర్ కాలనీలో రెండ్రోజులుగా రాని మంజీరా నీరు
- ఉగాది, రంజాన్ పండుగల సమయం కావడంతో తీవ్ర ఇబ్బందులు పడిన ప్రజలు
- నీటి ఎద్దడి లేకుండా చూడాలి
- ఆదిత్యనగర్ కాలనీ అధ్యక్షులు జి.సాయిలు



నవతెలంగాణ-సంగారెడ్డి

తలాపునే మంజీరా ఉన్నప్పటికీ.. నీటి సరఫరాలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల సంగారెడ్డికి నీటి కటకట తప్పడం లేదని ఆదిత్యనగర్ కాలనీ అధ్యక్షులు జి.సాయిలు విమర్శించారు.సంగారెడ్డి పట్టణంలో గత రెండ్రోజుల నుంచి మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న మంజీర నీరు రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అసలే వేసవికాలం.. ఆపై నీటి సరఫరా లేకపోవడంతో ప్రజలు తాగునీరు కూడా లేక ఇబ్బందులు పడుతుంటే.. మున్సిపల్ అధికారులు, జిల్లా అధికారులు పట్టించుకోకపోవడం సరికాదన్నారు. ఆదిత్యనగర్, వసంతనగర్, బర్మా కాలనీ, ఓడిఎఫ్ కాలనీ, బ్యాంకు కాలనీ, చౌరస్తా సుమారు 12 వార్డుల్లో మంజీరా నీరు రెండ్రోజుల నుండి రావడం లేదన్నారు. ఉగాది, రంజాన్ పండుగ సమయాల్లో కూడా మున్సిపల్ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోకపోవడం ఏంటని మండి పడ్డారు. పైప్లైన్ లికేజ్ అయితే.. నూతన టెక్నాలజీలతో తొందరగా పరి ష్కారం కావడానికి అవకాశం ఉన్నా అధికారుల నిర్లక్ష్యంతో రోజుల తరబడి నుంచి ఆ సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. వారంలో రెండు రోజులు నీటి సరఫరా జరగట్లేదని ఆరోపిం చారు. ఇదేంటని అధికా రులను అడిగితే పైప్‌లైన్ లీకేజీ, పైప్లైన్ పగులుతుందని నిర్లక్ష్యంగా చెప్పడం సరికాదన్నారు. వేసవికాలంలో ప్రజల దప్పిక తీర్చాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులకు, జిల్లా అధికారులకు లేదా అని ప్రశ్నించారు. వేసవికాలంలో భూగర్భ జలాలు ఎండి బోర్లలో నీరు రావడంలేదని.. దాంతో మంజీరా పైనే ఆధారపడుతున్న అనేక కాలనీలకు మంచినీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఒకవైపు ప్రభు త్వం వేసవికాలంలో నీటి కొరత లేకుండా చూడాలని చెప్తున్నా అది కాగితాలకు, వీడియో కాన్ఫరె న్సలకు మాత్రమే పరిమితమవుతున్నద న్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్య వైఖరి వీడి.. ఎక్కడైనా సమస్య వస్తే వెంటనే పరిష్కారం చేయాలన్నారు. లేని యెడల ప్రజలను సమీకరించి మున్సిపల్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.

లైంగికదాడి నిందితుల అరెస్టు

సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా గుర్తింపు

వివరాలు వెల్లడించిన ఎస్పీ



నవతెలంగాణ-కంది

మండలంలోని మామిడిపల్లి చౌరస్తాలో గతనెల 25న ఆటోలో వెళ్తున్న దంపతులపై దాడి చేసి.. భర్త ఎదుటే భార్యపై లైంగికదాడి చేసిన ఇద్దరు నిందితులను పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు ఎస్పీ పరితోష్ పంకజ్ సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం..

సంగారెడ్డి పట్టణానికి చెందిన ఇద్దరు యువకులు గతనెల 25న అర్ధరాత్రి కంది మండంలోని మామిడిపల్లి సర్వీస్ రోడ్డు పక్కన మద్యం తాగుతున్నారు. అదే సమయంలో సంగారెడ్డి నుంచి తమ సొంత గ్రామమైన హత్నూరకు దంపతులు ఆటోలో వెళ్తున్నారు. ఈ క్రమంలో మామిడపల్లి చౌరస్తా సమీపంలో కాలకృత్యాలు తీర్చుకోవడానికి భర్త ఆటోను పక్కకు ఆపాడు. ఈ క్రమంలో అక్కడే మద్యం సేవిస్తున్న ఆ ఇద్దరు యువకులు భర్తపై దాడి చేసి వివాహితను తమ స్కూటీపై ఎక్కించుకొని నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లారు. అనంతరం ఆమెను హింసించి.. పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డారు. కాగా నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు.. సీసీ ఫుటేజ్ ఆధారంగా వారిని గుర్తించారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు ఎస్పీ తెలిపారు. కాగా విలేకర్ల సమావేశంలో సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య గౌడ్, సంగారెడ్డి రూరల్ సీఐ క్రాంతి కుమార్, టాస్క్ ఫోర్స్ సిఐ శివకుమార్, ఎస్సైలు రవీందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

చెరువులో దూకి యువకుడు ఆత్మహత్య



(ఫైల్)

నవతెలంగాణ-తూప్రాన్

పట్టణానికి చెందిన దాసరి యాదగిరి (47) కుటుంబ కలహాలతో భార్యతో గొడవ పడి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. దాసరి యాదగిరికి భార్య ప్రవీణ, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. యాదగిరి డ్రైవింగ్ చేస్తూ ఉండేవాడు. యాదగిరికి సంబంధించిన పంట పొలాన్ని వేరే వ్యక్తి అక్రమంగా పట్టా రిజిస్ట్రేషన్ చేయించుకోవడంతో , తిరిగి మళ్ళీ అదే పంట పొలాన్ని దాసరి యాదగిరి పేరు లేదా కుటుంబ సభ్యుల పేరు పైన రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని, ఎన్నిసార్లు అడిగినా సదరు వ్యక్తి రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వలేదు. దీంతో, కుటుంబంలో భార్యతో గొడవలు జరుగుతుండేవని కుటుంబ సభ్యులు తెలిపారు. అందులో భాగంగానే ఆదివారం ఉదయం 10 గంటల సమయంలో అదే పంట పొలం విషయంలో మళ్లీ భార్యా భర్తల మధ్య గొడవ జరిగింది. అనంతరం సాయంత్రం సుమారు 4:30 గంటలకు ఇంట్లో నుంచి ఎవరికీ చెప్పకుండా దాసరి యాదగిరి బయటకు వెళ్లిపోయాడు. అప్పటినుంచి కుటుంబ సభ్యులకు యాదగిరి ఆచూకీ తెలియలేదు. సోమవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో పట్టణంలోని మ్యాడక చెరువులో చనిపోయి, నీటిపై తేలియాడుతూ కనిపించాడు. గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహాన్ని బయటకు తీసి, పోస్టుమార్టం నిమిత్తం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి.శివానందం తెలిపారు.

భవన నిర్మాణ కార్మిక మహాసభను విజయవంతం చేయండి

-ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్



నవతెలంగాణ-కోహెడ

భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిస్కరం కోసం ఏప్రిల్ 3న జిల్లాలోని శ్రామికభవన్‌లో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్ అన్నారు. సోమవారం మండలంలోని నారాయణపూర్ గ్రామంలో గంగాధర తిరుపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భవన నిర్మాణం గుర్తింపు కార్డు కలిగిన ప్రతి కార్మికుడి వివాహాలకు, డెలివరీ కేసులకు ఇస్తున్న రూ.30 వేల ఆర్థిక సాయాన్ని కళ్యాణలక్ష్మి మాదిరిగా రూ. లక్ష రూపాయలకు పెంచాలన్నారు. సహజ మరణానికి రూ.లక్ష 30 వేల నుంచి రూ.5 లక్షలకు పెంచాలని, తోటి గీతా, నేత కార్మికులకు ఇచ్చే విధంగా 50 ఏండ్లు నిండిన ప్రతి భవన నిర్మాణ కార్మికునికి రూ.6 వేల పెన్షన్ ఇవ్వాలన్నారు. లేబర్ కార్డును 60 ఏండ్ల నుంచి 75 ఏండ్ల వరకు వయస్సు పొడిగించాలని, లేబర్ కార్డు రెన్యువల్ ఐదు ఏండ్ల నుంచి 10 ఏండ్లకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె అశోక్, జిల్లా అధ్యక్షుడు బెక్కంటి సంపత్, గంగాధరి తిరుపతి, బొల్లి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

నవమి ఉత్సవాలకు రావాలని హరీశ్‌రావుకి ఆహ్వానం





నవతెలంగాణ-సిద్ధిపేట/నంగునూరు

సిద్ధిపేట నియోజకవర్గంలో, పట్టణంలో శ్రీరామ నవమి సందర్భంగా రావాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావుకి ఆలయ నిర్వాహకులు ఆహ్వానం పలికారు. నంగునూర్ మండలం నర్మేట గ్రామంలోని రామాలయం, సిద్ధిపేట పట్టణం లోని హరిప్రియ నగర్‌లోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయ, శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయం, గణేష్ నగర్ శ్రీ ప్రసనంజనేయ స్వామి దేవాలయం, శ్రీ రామ రాజు రావి చెట్టు హనుమాన్ దేవాలయంలో జరిగే ఉత్సవాలకు రావాలని ఆలయ నిర్వహకులు హరీష్ రావుకి పత్రిక అందజేసి, ఆహ్వానం పలికారు.

మా భూములు తిరిగి మాకివ్వండి

తహసీల్దార్‌కు గాగీల్లపూర్ గ్రామస్తుల వినతి

వ్యవసాయ కళాశాలకు స్థల పరిశీలన



నవతెలంగాణ-బెజ్జంకి : 2007లో తోటపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి ప్రభుత్వం రైతుల వద్ద భూములు సేకరించి పరిహారం చెల్లించిం ది.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం అధికారం చేపట్టిన అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రిజర్వాయర్ నిర్మాణానికి బదులుగా మండలంలోని తోటపల్లి చెరువుకు మరమ్మతులు చేపట్టి ఆన్ లైన్ రిజార్వాయర్ గా మార్చింది. దీంతో రైతుల వద్ద సేకరించిన భూములు ప్రభుత్వ అధీనంలోనే ఉన్నాయి.రైతులు తమ భూముల్లో పంటలను సాగు చేసుకుంటున్నారు.గాగీల్లపూర్ గ్రామ శివారులో నూతన వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది.కళాశాల భవన నిర్మాణానికి సోమవారం తహసీల్దార్ సిబ్బందితో కలిసి స్థల పరిశీలనకు వెళ్లారు.గాగీల్లపూర్ గ్రామస్తులు మా భూముల తిరిగి మాకివ్వండని తహసీల్దారుకు వినతిపత్ర మందజేశారు. ఈ సందర్బంగా తహసీల్దార్ రైతులు లేవనెత్తిన అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టి కి తీసుకెళ్తానని తహసీల్దార్ సమాధానం చెప్పారు. అనంతరం సర్వే అధికారులు కళాశాల నిర్మాణానికి హద్దులు ఏర్పాటు చేశారు. రైతులు మల్లారెడ్డి, తిరుపతి రెడ్డి,శ్రీనివాస్ రవేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలు ఉన్నారు.

సీపీఐ(ఎం) జాతీయ మహాసభల ప్రతినిధిగా మల్లారెడ్డి



నవతెలంగాణ-సిద్ధిపేటఅర్బన్

2025 ఏప్రిల్ 2నుండి 6 వరకు తమిళనాడు రాష్ట్రంలోని మదురైలో ఐదు రోజులపాటు జరిగే సీపీఐ(ఎం) జాతీయ మహాసభల ప్రతినిధిగా సీపీఐ(ఎం) సిద్ధిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ఎన్నిక కావడం హర్షనీయం. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, మిత్రులు, శ్రేయోభిలాషిలు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.. మధురైలో జరిగే జాతీయ మహాసభలకు దేశంలో అన్ని రాష్ట్రాల నుంచి ప్రజా ఉద్యమా లకు ప్రాతినిధ్యం వహించిన నాయకత్వం ఈ మహాసభలకు ప్రతినిధులుగా హాజరుకానున్నారు. ఈ మహాసభలో ప్రపంచంలో జరుగుతున్న సామాజిక ఆర్థిక రాజకీయ పరిస్థితులతో పాటు సామ్రాజ్యవాదులు చేస్తున్న దోపిడీపై చర్చ జరుగుతుందన్నారు. ముఖ్యంగా అమెరికా సామ్రాజ్యవాదం అనుసరిస్తున్న ఇతర దేశాల మీద దాడులు చేసి వనరులు దోచుకోవాలనే పద్ధతి వ్యతిరే కంగా ఈ మహాసభలలో తీర్మానం చేయ డం జరుగుతుందన్నారు. దేశంలో నరేంద్ర మోడీ అనుసరిస్తున్న ప్రజావ్యతి రేక విధానాలు, ధరల పెరుగుదల, నిరుద్యోగం, విద్య,వైద్యం వ్యవసాయ రంగ అభివృద్ధి, దళిత, గిరిజనుల సమస్యలు ఆదివాసుల హక్కులు రాష్ట్రాల హక్కులు ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా, రాజ్యాంగ పరిరక్షణ లాంటి సమస్యలపై చర్చించి దేశ వ్యాప్తంగా సీపీఐ(ఎం)ను బలోపేతం చేసి ప్రజలకు అండగా ఉండే విధంగా మహాసభలు వేదిక కాబోతున్నాయన్నారు.

నాడు ఆహార భద్రత చట్టం.. నేడు పేదలకు సన్న బియ్యం

-గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

యూపీఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ ఆదేశాలతో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆహార భద్రతా చట్టం అమలు చేయగా, నేడు రాష్ట్రంలోని పేదలందరికీ సన్న బియ్యం పంపిణీ కాంగ్రెస్ ప్రభుత్వ ఘనతే అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అట్టడుగు నిలిచిన మైనార్టీల అభ్యున్నతికి కట్టుబడి పని చేస్తున్నట్లు స్పష్టం చేశారు. కాగా రాష్ట్ర చరిత్రలో సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మకం కానుండగా, దివంగత ప్రధాని ఇందిరాగాంధీ వెట్టి చాకిరి విముక్తి పథకం, అలాగే కూడు, గుడ్డ, ఇల్లు లక్ష్యంతో పేదలను తీర్చిదిద్దునట్లు స్పష్టం చేశారు. సామాజిక న్యాయం లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తూ పథకాలను నేరుగా వర్తింపజేస్తున్నట్లు చెప్పారు. అయితే గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో బియ్యం మాఫియా ఇష్టారాజ్యంగా మారగా, సాక్షాత్తు అప్పటి సీఎం సహా నిధి, ధాన్యం, బియ్యాన్ని పక్కదారి పట్టించినట్లు ఆరోపించారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం రూ 10665 కోట్లు వెచ్చిస్తూ 2 కోట్ల 85 లక్షల మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరుస్తున్నట్లు స్పష్టం చేశారు. ఉగాది, రంజాన్ పర్వదిన సందర్భంగా పేదలందరికీ సన్నబియ్యం పంపిణీ చేపట్టడం పట్ల పేదల నుంచి హర్షం వ్యక్తం అవుతుందని అన్నారు. అలాగే గజ్వేల్ పట్టణంలో మజీద్ కమిటీ చైర్మన్ మతీన్ ఇతర మైనార్టీ పెద్దలు, ముస్లిం సోదరులకు ఆయన రంజాన్ పండగ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

సత్యసాయిబాబా సేవాసమితి సేవలు అభినందనీయం

నవతెలంగాణ-పటాన్‌చెరు



సమాజ సేవలో శ్రీ భగవాన్ సత్యసాయి బాబా సేవాసమితి సేవలు అభినందనీయమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. వేసవికాలం సందర్భంగా ప్రయాణీకుల దాహార్తిని తీర్చేందుకు పటాన్‌చెరు పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన శ్రీ భగవాన్ సత్యసాయిబాబా చలివేంద్రాన్ని సోమవారం ఉదయం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ సంవత్సరం వేసవికాలంలో చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చడం స్ఫూర్తిదాయకమన్నారు. అనంతరం సత్యసాయి బాబా పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-జోగిపేట



జోగిపేట పట్టణంలో సోమవారం జరిగిన రంజాన్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పాల్గొన్నారు. పట్టణం లోని స్థానిక మైనార్టీ కార్యకర్తల ఇంటికి వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యకర్తలు అందరిని కలిసి రంజాన్ శుభాకాంక్షలు వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా డీసీసీబీ ఉపాధ్యక్షులు జయపాల్ రెడ్డి, పుల్కల్ మండల అధ్యక్షులు మాచర్ల విజయకుమార్, మాజీ ఎంపీపీ రామ గౌడ్, మాజీ మార్కెట్ చైర్మెన్ నాగభూషణం, నాయకులు వెంకటేశం, బీర్ల శంకర్, మైనార్టీ నాయకులు, తోపాటు తదితరులు పాల్గొన్నారు.



చెన్న బసవేశ్వర్ ఆలయాన్ని దర్శించుకున్న ఎంపీ

నవతెలంగాణ-మనూర్

నాగలిగిద్ద మండలంలోని మావినెల్లిలో చెన్న బసవేశ్వర్ ఆలయ జాతర ప్రతీయేడు ఉగాది సందర్భంగా ఘనంగా జరుగుతుంది. ఈసారి కూడా అంగరంగా వైభవంగా జాతర సాగింది. అయితే జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కాం ఈ వేడుకల్లో పాల్గొని.. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా భాల్కి బసవలింగ స్వామి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో శెట్కార్ కుటుంబ సభ్యులు పాల్గొని.. స్వామి వారి ఆసిస్సులు తీసుకున్నారు. అనంతరం నాటక ప్రదర్శన తిలకించి సంతోషం వ్యక్తం చేశారు. ఎంపీతో పాటు నాగేష్ శెట్కార్, శంకరయ్య స్వామి, సంగుశెట్టి పటేల్, మనోహర్ పటేల్, గ్రామస్తులు పాల్గొన్నారు.



యువకులు క్రీడల పట్ల ఆసక్తి చూపించాలి

నవతెలంగాణ-గుమ్మడిదల

యువకులు క్రీడల పట్ల ఆసక్తి చూపించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి అన్నారు. ఉగాది పండుగను పురస్కరించుకొని మండలంలోని కానుకుంట గ్రామంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు పలుగు గోవర్ధన్‌రెడ్డి తనసొంత నిధులతో వాలీబాల్ ఇన్విటేషన్ టోర్నమెంట్‌ను సోమవారం ఏర్పాటు చేశారు. పలు మండలాల నుంచి పెద్ద ఎత్తున క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ సి.అంజిరెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి హాజరయ్యారు. విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం అంజిరెడ్డి మాట్లాడుతూ.. యువకులు క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలన్నారు. క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసం లభిస్తుందన్నారు. ఉగాది పండగ సందర్భంగా క్రీడలను ఏర్పాటు చేసిన గోవర్ధన్ రెడ్డిని అభినందించారు. కాగా ప్రథమ బహుమతి గుమ్మడిదల, ద్వితీయ బహుమతి వీరారెడ్డిపల్లి సాధించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ప్రతాప రెడ్డి, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు అంజి రెడ్డి, మండల అధ్యక్షులు ఐలేష్, మాజీ మండల అధ్యక్షులు నర్సంపల్లి రాజిరెడ్డి, బొల్లారం బిజెపి టౌన్ ప్రెసిడెంట్ ఆనంద్ కృష్ణా రెడ్డి, ఆర్గనైజర్ కరాటే మాస్టర్ సంజీవ తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

ప్రజాసేవతో పాటు సేవా కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని కొత్త బస్టాండ్ వద్ద మాజీ కౌన్సిలర్ చంద్రయ్య ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వేసవి సందర్భంగా ప్రజల దాహార్తిని తీర్చేందుకు మాజీ కౌన్సిలర్ చంద్రయ్య ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రతి ఏటా సేవా కార్యక్రమాలను చేపడుతుండడంపై సంతోషం వ్యక్తం చేశారు. బాటసారులు, ప్రయాణికులు, ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డిని మరియు స్థానిక నాయకులను చంద్రయ్య ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జైపాల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజు, చక్రపాణి, వెంకటయ్య, రాజగోపాల్, దీననాథ్, లక్ష్మన్, శ్రీను, మోజెష్, ఆటో యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



సేవల్లో ఆదర్శంగా నిలవాలి

ఆత్మ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం

జోగిపేట 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు

నవతెలంగాణ-జోగిపేట

రైతులకు మంచి సేవలను అందించి ఆదర్శంగా నిలవాలని అందోల్ జోగిపేట మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు అన్నారు. జోగిపేట ఆత్మ కమిటీ డైరెక్టర్‌గా నూతనంగా ఎన్నికైన కాలేద్‌ను సోమవారం స్థానిక వార్డులో శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను గుర్తించి పదవులను ఇస్తుందన్నారు. రైతుల సంక్షేమం కోసం ఆత్మ కమిటీ కృషి చేయాలని ఆకాంక్షించారు. వార్డు కు చెందిన కార్యకర్తను ఎంపిక చేయడం పట్ల రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డులోని మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

తువాలతో గొంతు నులిమి హత్య


(ఫైల్)

నవతెలంగాణ-కల్హేర్

మద్యం తాగుతుండగా వాగ్వివాదం జరిగి ఓ వ్యక్తిని తువాలతో గొంతు నులిమి హతమార్చారు. ఈ ఘటన కల్హేర్ మండల కేంద్రంలో ఆదివారం రాత్రి జరిగింది. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. కల్హేర్ గ్రామ శివారులోని కొత్తచెరువుతాండాకు చెందిన హరిసింగ్(56) కల్హేర్ ఎంపీడీవో ఆఫీసులో స్వీపర్‌గా పనిచేసేవాడు. అయితే ఆదివారం రోజున అదే తాండాకు చెందిన గణపతి, తుకారాంతో కలిసి హరిసింగ్ మద్యం తాగాడు. ఈ క్రమంలో వారి మధ్య చిన్న గొడవ మొదలై.. తీవ్ర వాగ్వివాదానికి దారి తీసింది. దాంతో కోపోద్రిక్తులైన గణపతి, తుకారాంలు.. హరిసింగ్‌ను అతని మెడలోని తువాలతో గొంతు బిగించి హత్య చేశారు. ఈ ఘటనను కల్హేర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి చూడడంతో.. వారు అక్కడినుంచి పరారయ్యారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. కాగా ఘటన స్థలాన్ని జాగిలాలతో పరిశీలించి.. ఆధారాలు సేకరించారు. నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, కంగ్టీ సీఐ చంద్రశేఖర్ రెడ్డి ఘటనా స్థలాన్ని సందర్శించి హత్యకు గల కారణాలను తెలుసుకున్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

- ఈద్గా, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు
- జహీరాబాద్‌లో వక్ఫ్‌భూములను రక్షించాలని ప్లకార్డులతో ఈద్గాలో నిరసనలు

నవతెలంగాణ-జహీరాబాద్

ఆదివారం రోజున నెలవంక కనిపించడంతో సోమవారం రోజున రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ముస్లీం సోదరులు ఉదయాన్నే ఈద్గా, మసీద్‌ల్లో ప్రత్యేక ప్రార్థనాలు జరిపారు.

గతంలో ఎన్నడూ లేనివిధంగా జహీరాబాద్‌లో ఈయేడు ఈదుల్ ఫితర్ పండగ వింత నిరసనల మధ్య కొనసాగింది. వక్ఫ్ బోర్డును రక్షించాలని.. బోర్డు నియమ నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రభుత్వానికి తగిన గుణపాఠం కలగాలని ప్లకార్డులతో, స్లోగన్లతో ముస్లిం సోదరు లు ఈద్గాలో నిరసనలు తెలిపారు. ఈద్-ఉల్-ఫితర్‌నమాజ్‌కు హాజరైన ప్రతీ పౌరుడు నల్ల బ్యాడ్జీలు ధరించి శాంతియుతంగా పండుగలో నిరసనలు తెలపాలని జమైతుల్ ఉల్మా, ప్రముఖుల పిలుపుతో జిల్లాలోని మైనార్టీ సహోదరుల ందరూ నల్లబ్యాడ్జీలు ధరించి నమాజ్ చేశారు. ప్రత్యేక ప్రార్థనల కేంద్ర ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు..

జహీరాబాద్ పట్టణంలోని ఈద్గాలో జరిగిన ప్రార్థనల్లో రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మెన్ యన్.గిరిధర్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్, నియోజక వర్గంలోని బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఐ(ఎం) నాయకులు పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరిగే ఈ పండుగను కుటుంబ సభ్యుల మధ్య ఆనందోత్సవాలతో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలోటీజీ ఐడీసీ మాజీ చైర్మెన్ మహ్మద్ తన్వీర్, మాజీ మున్సిపల్ చైర్మెన్‌లు అల్లాడి నర్సింలు, మహంకాళి సుభాష్ గుప్తా,గుండప్ప యాదవ్, విజయ్‌కుమార్, వెంకటేశం, నరసింహారెడ్డి, రాములు యాదవ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు నాగిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బిజీ సందీప్, బాల్ రెడ్డి, ఎంఐఎం నాయకులు అత్తర్, మైనార్టీ సోదరులు మహమ్మద్ లోక్మాన్, సైఫొద్దీన్ గోరి, అత్తర్ గౌరీ, ఈద్గా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మహమ్మద్ మజీద్, మహ మ్మద్ అక్బర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం : ముస్లింల పవిత్ర పండుగ రంజాన్‌ను రామచంద్రాపురం, భారతి నగర్, తెల్లాపూర్ మున్సిపాల్టీలోని గ్రామాల్లో కుల మతాలకు అతీతంగా ఘనంగా జరిపారు. రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్‌రెడ్డి, తెల్లాపూర్ మున్సిపాల్టీ తాజా మాజీ చైర్‌పర్సన్ లలితా సోమిరెడ్డి, తాజా మాజీ వైస్ చైర్మెన్ రాములు గౌడ్ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింలు ఉదయాన్నే మసీదుల వద్దకు వెళ్లి ప్రార్థనలు జరిపారు. హిందువులు ముస్లిం సోదరుల వద్దకు వెళ్లి అలయ్ బలయ్ ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

న్యాల్‌కల్ : మండంలోని న్యాల్‌కల్, మెటల్‌కుంట, రేజింతల్, చాల్కి, అత్నూర్ గ్రామాల్లో ఈద్గా, మసీదుల వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు ఆత్మీయ ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పండుగ సందర్భంగా మైనార్టీల ఇంటిలో తీపి వంటకాలతో సురుకుంబా స్వీకరించారు. కాగా ఈ వేడుకలో ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. మైనార్టీ సోదరులు ఎంపీని ఆత్మీయ అలింగనం చేసుకున్నారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతలు శ్రీనివాస్ రెడ్డి, కొత్తపల్లి భాస్కర్ రెడ్డి, సిద్ధి లింగయ్య స్వామి, శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, మైనార్టీ నాయకులు తదితరులున్నారు.

జోగిపేట : అందోల్, జోగిపేట మున్సిపల్ పరిధిలో రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. 17వవార్డులో మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు ఆధ్వర్యంలో 200మంది పేద ముస్లిం సోదరులకు గిఫ్ట్ ప్యాకెట్లు అందజేశారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక వార్డులో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మైనార్టీ సోదరులను అలింగనం చేసుకొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. రంజాన్ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాం క్షించా రు.అనంతరం ఒకరినొకరు ఆత్మీయ ఆలింగనం చేసుకుంటూఈద్ ముబారక్ చెప్పుకున్నారు. అలయ్ బలయ్ తీసుకున్నారు.

చౌటకూర్ : మండలంలోని వివిధ గ్రామాల్లో గల ఈద్గాల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు రంజాన్ ప్రాముఖ్యత గురించి వివరించారు. సహరితో ప్రారంభమై ఇఫ్తార్‌తో ముగిస్తుందని తెలిపారు. రంజాన్ నెల ముగింపులో జరిపే ఈద్-ఉల్-పీతర్ పండగనే రంజాన్ అంటారని తెలిపారు.

ఐడీఏబొల్లారం : బొల్లారం మున్సిపల్ పరిధిలో రంజాన్ సందర్భంగా పలు ఈద్గాల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. హిందూ ముస్లిం సోదరులు బాయ్ బాయ్ అంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేశారు. పేదవారికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొల్లారం కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం అధ్యక్షుడు అమీర్ ఖాన్, సొహైల్ ఖాన్, ఇమ్రాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.





మనూర్ : నాగలిగిద్ది, మనూర్ మండలం కేంద్రాలతో పాటు గ్రామాల్లో రంజాన్ వేడుకలు ఘనంగా జరిపారు. ముస్లిం సోద రులు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థన లు చేసి.. ఒకరికొకరు అలింగంతో శుభాకాంక్షలు తెలిపారు. అంబెద్కర్ పూలే సేవా సమతి రాష్ట్ర అధ్యక్షులు రహీమ్ ఇంటికి రాష్ట్ర గొర్రెలు పెంపకందారుల అధ్యక్షులు బాపు మాలశెట్టి యాదవ్ వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు అంజుగౌడ్, గోవింద్ యాదవ్, పండరి తదితరులు పాల్గొన్నారు.

పుల్కల్ : గత నెల రోజులుగా ముస్లిం సోదరులు పాటించిన కఠోర ఉపాసదీక్షలు ముగిశాయి. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో కుల మతాలకు అతీతంగా రంజాన్ పండుగను ఘనంగా జరిపారు. ఉదయాన్నే ఈద్గాల వద్దకు చేరుకున్న ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆ లింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తమ పూర్వీకుల సమాధుల వద్దకు వెళ్లి నివాళులు అర్పించారు. మండల పరిధిలోని ముద్దాయిపేట గ్రామంలో రంజాన్ సందడి వాతావరణంలో ఘనంగా జరిగింది. కార్యక్రమంలో పాషా పటేల్, సర్దార్ పటేల్, మక్బుల్ పటేల్, ఫజల్ పటేల్, షర్ఫుద్దీన్ పటేల్, సలీం పాషా, ఖిజర్ పాషా, జాకీర్ పాషా, మదర్ పాషా, రహీం పాషా, మహిముద్ పాషా, జావిద్‌పాష,తాహెర్ పాషా, అన్వర్‌పాష, వాజిద్, అశ్ఫక్‌పాషతదితరులు పాల్గొన్నారు.

మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ముస్లిం మైనార్టీ సోదరులు రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు అలయ్‌బలయ్ తీసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పుల్కల్ ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్ ఆయా ఈద్గాల వద్ద బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ సైఫుద్దీన్, మహమ్మద్ సాదక్ అలీ, మొహమ్మద్ షాకీర్, మహమ్మద్ తాజోద్దీన్, సాజిత్ ఇస్మాయిల్, గఫార్, అయాజ్, పుల్కల్ ముస్లిం మైనార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాయికోడ్ : మండలంలోని వివిధ గ్రామాల్లో ముస్లింలు భక్తిశ్రద్ధలతో రంజాన్ పండగను జరిపారు. ఈద్గాల వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరి కొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. మసీదులు, ఈద్గాల వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ముస్లీంలు భారీగా పాల్గొన్నారు. నమాజు అనంతరం స్నేహితులు, బంధుమిత్రులు ఆలింగనాలు చేసుకొని ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. మామిడిపల్లిలో మాజీ ఏఎంసీ డైరెక్టర్ మహబూబ్ పటేల్, మాజీ కో ఆప్షన్ సభ్యులు సాదాక్ పటేల్‌కు పలువురు నాయకులు, అభిమానులు, బంధువులు ఆలింగనం చేసు కుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మామిడిపల్లి మాజీ ఎంపిటిసి మహంకాళి, సీనియర్ నాయ కులు బాబర్ పటేల్, భీమ్ రావు పటేల్, గొల్ల మణిక్యయ్య, యువ నాయకులు రజినీకాంత్ పటేల్, సతీష్ యాదవ్, మల్లేష్ యాదవ్, చాకలి శంకర్, శేరి పాషా, హసన్ పటేల్, మహ్మద్ ఇమ్రాన్, మహ్మద్‌ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

కోహిర్ : మండలంలోని బిలాల్పూర్, కోహిర్, దిగువల్, కవేలి గ్రామాల్లో రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తీపి వంటలతో వేడుకను ఘనంగా జరిపారు. వక్ఫ్‌బోర్డ్ బిల్లులకు వ్యతిరేకంగా నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. వక్ఫ్ బోర్డ్ బిల్లు చేపట్టొదని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మునురుద్దీన్, నసీర్ పటేల్, బకుస్ప టేల్, అజీమ్ శంషుద్దీన్, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.





























హుస్సేన్‌నగర్‌లో పారిశుధ్యం అస్తవ్యస్తం

నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలోని గొర్రెకల్ గ్రామపంచాయతీ ఆమ్లెట్ మధిర గ్రామమైన హుస్సేన్‌నగర్‌లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. ఓ వైపు ప్రత్యేక అధికారుల బదిలీలు.. మరోవైపు పెండింగ్ బిల్లులతో గ్రామాభివృద్ధి కుంటు పడింది. గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధులు నిలిచిపోవడం.. ఇప్పటికే అప్పులు తెచ్చి పనులు చేయించడం, ఆ బిల్లులు కూడా పెండింగ్‌లో ఉండడంతో గ్రామ కార్యదర్శులు అభివృద్ధి పనులపై ఆసక్తి చూపడం లేదు. దాంతో గ్రామాభివృద్ధి కుంటు పడుతున్నది.



హుస్సేన్‌నగర్‌లో ముస్లిం కాలనీ దుర్గంధంలో కొట్టుమిట్టాడుతుంది. నాలుగేళ్ల క్రితం గ్రామంలో సీసీ రోడ్డు వేయగా.. అప్పుడు మురికి కాలువ నిర్మాణానికి నిధులు మంజూరు కాలేదు. దాంతో మురికి కాలువ నిర్మాణనికి నోచుకో లేదు. కాలనీలో సుమారు 15 నుంచి 20 వరకు గృహాలు ఉన్నప్పటికీ మురికి కాలువలు లేవు. దాంతో గృహాలకు సంబంధించిన వ్యర్థ నీరు ఇంటి ముందు నుంచే ఏరులై పారుతున్నది. దుర్గంధంతో ముక్కుపుటాలు అదురుతు న్నాయని.. కనీసం బయటికి కూడా రాలేకపోతున్నామని స్థానికులు వాపోతున్నారు. కనీసంసిమెంటు పైపులను అమర్చి పాత మురికి కాలువలోనైనా మురుగునీటిని పంపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మురికి నీటితో దోమలు, ఈగలు వృద్ధి చెంది వ్యాధులు విజృంభిస్తు న్నాయని భయాం దోళన వ్యక్తం చేస్తు న్నారు. మురికి కాలువలో నుంచి మిషన్ భగీరథ తాగునీటి పైపులు వేశారని.. దాంతో నీళ్లు తాగాలన్నా భయం వేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి.. తమ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

ఇంటి బయటి పెట్టిన ఆటో చోరీ..



నవతెలంగాణ-చౌటకూర్

రోజూలాగే ఇంటి బయట పార్క్ చేసిన ఆటోను అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగులు చోరీ చేశారు. ఈ ఘటన మండలంలోని ఏటిగడ్డ లింగంపల్లిలో ఆదివారం అర్ధరాత్రి జరిగింది. పోలీసులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. ఏటిగడ్డ లింగ ంపల్లి గ్రామానికి చెందిన బ్యాగరి అశోక్ ఆటో (టీఎస్15యూడీ3779 నెంబర్ గల ఆటో) నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అయితే రోజులాగే ఆదివారం రాత్రి కూడా ఆటోను ఇంటి బయటే పార్క్ చేశాడు. అయితే అర్ధరాత్రి సమయంలో మల విసర్జన కోసం బయటికి రాగా.. ఆటో కనిపించలేదు. దాంతో గుర్తు తెలి యని వ్యక్తులు ఆటోను ఎత్తుకెళ్లినట్లు పుల్కల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఆటోను గుర్తుపట్టి సమాచారం అందిస్తే మంచి బహుమతి ఇస్తానని బాధితుడు చెబుతున్నాడు. ఎవరికైనా ఆటో కనిపిస్తే వెంటనే బాధితుడికి 8106229873 లేదా పుల్కల్ పోలీస్‌స్టేషన్‌కు 8712661837కు సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE,
AT: SANGAREDDY

OS.NO. 278 OF 2024

BETWEEN:

Sri. Md. Majeed Ali and Others .... Plaintiffs

AND

Sri. Anil Kulakarni and others .... Defendants

NOTICE

To,

D1). Sri. Anil Kulakarni S/o. Narayan Rao K, Aged about 33 Years, Occ: Lecturer, R/o. H. No. 5-8-128, Shantinagar, Sangareddy (M) & Dist.,

Whereas the plaintiffs are filed above filed Suit for Declaration of title, consequential Injunction and cancellation of sale deed vide doc. No.6091/2005 against the Defendants The above case is posted on 15-04-2025 at 10-30 am for your appearance is required. On the said date and in above said Court you have to appear either in person or through Advocate if you fail to appear before above said court in any reasons the suit shall be decided on merits.

//BY ORDER OF THE COURT//

Sd/-
MOHAMMED ADIL,
Advocate,
Sangareddy.
CELL: 8790564673
8977241648

IN THE COURT OF THE HON'BLE PRINCIPALJ UNIOR CIVIL JUDGE,
AT: SANGAREDDY

I.A.NO 432 OF 2024
IN
OS.NO. 278 OF 2024

BETWEEN:

Sri. Md. Majeed Ali and Others ....Petitioners/Plaintiffs

AND

Sri. Anil Kulakarni and others ....Respondents/Defendants

NOTICE

To,

R1).Sri. Anil Kulakarni S/o. Narayan Rao K, Aged about 33 Years, Occ: Lecturer, R/o. H. No. 5-8-128, Shanti Nagar, Sangareddy Town and District.,

Whereas the Petitioners/Plaintiffs are filed above Suit for Declaration of title, consequential Injunction and cancellation of sale deed vide doc. No.6091/2005 along with Interlocutory Number for Not to alienate against the Respondents/Defendants. The above case is posted on 15-04-2025 at 10-30 am for your appearance is required. On the said date and in above said Court you have to appear either in person or through Advocate if you fail to appear before above said court in any reasons the suit shall be decided on merits.

//BY ORDER OF THE COURT//

Sd/-
MOHAMMED ADIL,
Advocate,
Sangareddy
CELL: 8790564673
8977241648

IN THE COURT OF THE HON'BLE PRINCIPALJ UNIOR CIVIL JUDGE,
AT: SANGAREDDY

I.A.NO 431 OF 2024
IN
OS.NO. 278 OF 2024

BETWEEN:

Sri. Md. Majeed Ali and Others ....Petitioners/Plaintiffs

AND

Sri. Anil Kulakarni and others ....Respondents/Defendants

NOTICE

To,

R1).Sri. Anil Kulakarni S/o. Narayan Rao K, Aged about 33 Years, Occ: Lecturer, R/o. H. No. 5-8-128, Shantinagar, Sangareddy (M) & Dist.,

Whereas the Petitioners/Plaintiffs are filed above Suit for Declaration of title, consequential Injunction and cancellation of sale deed vide doc. No.6091/2005 along with Interlocutory Number for Not to interfere against the Respondents/Defendants. The above case is posted on 15-04-2025 at 10-30 am for your appearance is required. On the said date and in above said Court you have to appear either in person or through Advocate if you fail to appear before above said court in any reasons the suit shall be decided on merits.

//BY ORDER OF THE COURT//

Sd/-
MOHAMMED ADIL,
Advocate,
Sangareddy
CELL: 8790564673
8977241648

మత్తులో చిత్తవుతున్న యువత

- కన్నతల్లులకు కడుపుకోత

నవతెలంగాణ-నిజాంపేట

మండలంలోని గ్రామాలలో యువత మత్తుకు బానిసై మత్తులో చిత్తవుతున్నారు. ఏ గ్రామానికి వెళ్లి చూసినా యువకులు మద్యానికి బానిసై, అతిగా సేవించి నిషాలో ఏం చేస్తున్నారో వారికి అర్థం కావడం లేదు. ఆన్లైన్ బెట్టింగులు కట్టి డబ్బులు పోయేసరికి అతిగా మద్యం సేవించి. పేకాట ఆడుతూ పైసలు పోగొట్టుకొని, అమ్మాయి ప్రేమ విఫలం అయ్యిందని, సెల్ ఫోను కొనివ్వడం లేదని, తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తూ, ఏం చేయాలో తెలియక మద్యానికి అలవాటు పడి క్షణికావేశంలో ఉరి వేసుకుని, పురుగుమందు తాగుతూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వీరి మరణాలతో తల్లిదండ్రులకు కడుపుకోతే మిగులుతుంది. 20 సంవత్సరాల వరకు ఎలాంటి కష్టాలు రాకుండా తమ పిల్లలను పెంచి పెద్ద చేసిన తర్వాత చివరకు ఉరి తాళ్లతో చనిపోతుంటే ఏ తల్లి తండ్రికి అయినా భరించలేని బాధ. తల్లిదండ్రులు చెప్పిన మాట వినక, ఏ పని చేయకుండా రోడ్లపై తిరుగుతూ జల్సాలు చేస్తున్నారు. వీటన్నిటికీ కారణః విచ్చలవిడిగా మద్యం లభించడం, మార్కెట్లో డ్రగ్స్ దొరకడమే. ప్రభుత్వాలు పకడ్బందీగా అన్నింటిపై నజర్ వేసినట్లయితే కొంతవరకు అరికట్టిన వారవుతారని పలువురు వాపోతున్నారు. ఏది ఏమైనా అధికారులు అన్నింటిపై దృష్టి పెట్టి తగు జాగ్రత్తలు తీసుకొని యువతను కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిని కలసిన పైడి శ్రీధర్ గుప్తా

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, సుజాత దంపతులకు ప్రముఖ వ్యాపారవేత పైడి శ్రీధర్ గుప్తా పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.సోమవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో ప్రముఖ వ్యాపారవేత పైడి శ్రీధర్ గుప్తా మర్యాదపూర్వకంగా కలిసి మదన్ రెడ్డి దంపతులను శాలువా, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల మాధవరెడ్డి, పీఎసీఎస్ చైర్మెన్‌లు మాచునూరి రాజు యాదవ్, వెంకటరామిరెడ్డి, ఎద్దు మల్లేశం తదితరులు ఉన్నారు.

సూరమ్మ దేవతకు బోనాలు

నవతెలంగాణ-టేక్మాల్



మండల పరిధిలోని సూరంపల్లి గ్రామంలో సూరమ్మ దేవతకు సోమవారం మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు. గ్రామానికి చెందిన వరాల బిక్షపతి, జాతరను దిగ్విజయవంతంగా జరిగేలా చూశారు. ఈ దేవత పేరు మీదనే గ్రామము ఏర్పడిందని, గతంలో గ్రామానికి కొద్ది దూరంలో, గ్రామము ఉండేదని, అక్కడ కరువు కాటకాలతో రోగాలతో ప్రజలు ఇబ్బంది పడుతుండేవారు. గ్రామాన్ని విడిచి బతుకుదెరువు కోసం వెళ్లేవారని, గ్రామానికి, కాపలాగా సూరమ్మను నెలకొల్పడంతో ఆ గ్రామం సస్యశ్యామలంగా మారిందని, పంటలు బాగా పండేదని ఇప్పటికీ చెప్పుకుంటున్నారు. అప్పటినుంచి ఈ గ్రామంలో సూరమ్మ దేవాలయం దేవతకు బోనాలు బండ్ల ఊరేగింపు జరిపించడం ఆనవాయితీగా వస్తుందని, గ్రామస్తులు తెలిపారు.

ఉరి వేసుకొన యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రానికి చెందిన కమ్మరి నరసింహ చారి (20) ఆదివారం రాత్రి దాదాపు 11 గంటలకు తన ఇంటిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని నానమ్మ కమలమ్మ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. నరసింహచారి తల్లి చనిపోవడంతో చిన్నప్పటి నుంచి నానమ్మ కమలమ్మ వద్దే పెరిగాడు. ఈ మధ్య ఆమెకి వయస్సు పై బడటంతో తాను పని చేయడం వీలుకావడం లేదని, నిన్ను సాదడం నాతో కాదని, ఇంకా ఎన్ని రోజులు పని చేయకుండా ఉంటావని ఇకనుంచి ఏదైనా పని చేసుకొని బ్రతకమని కమలమ్మ మనుమడు నరసింహచారిని మందలించారు. దాంతో అతను మనస్థాపం చెంది క్షణికవేశంలో తన ఇంటికి అనుకోని ఉన్న షట్టర్ పై కప్పుకి సపోర్టుగా ఉన్న కర్రకి, చీరతో ఆదివారం రాత్రి సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి నానమ్మ కమలమ్మ సోమవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. తెలిపారు.

ప్రమాదవశాత్తు నీట మునిగి యువకుడు మృతి

నవతెలంగాణ-పాపన్నపేట



ప్రమాదవశాత్తు నీట మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఏడుపాయల ఆలయ సమీపంలోని మంజీరా నది రెండోంతెన వద్ద సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం అమీరాబాద్‌కు చెందిన సిర్గోయి రాజు(26) ప్రైవేట్ జాబ్ చేసుకుంటూ జీవిస్తున్నాడు.అమ్మవారి దర్శనం కోసం స్నేహితులతో కలిసి ఏడుపాయల ఆలయానికి సోమవారం వచ్చాడు. స్నానం చేసేందుకు ఆలయ సమీపంలోని రెండో వంతెన వద్ద నీటిలోకి దిగారు. స్నానం చేస్తూ ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందాడు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. భార్య సురేఖ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

రాజీవ్ యువ వికాసం పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తాం

- ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తూ ఆర్థికసాయం అందించడానికి ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసే దిశగా ముందుకు పోతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని మీసేవ సెంటర్‌లో జీవ్ యువ వికాసం పోర్టల్‌ను కలెక్టర్ పరిశీలించారు. స్వయంగా దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే విధానాన్ని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని బీసీ, ఎస్సీ ఎస్టీ మైనారిటీలు యువతి, యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ పథకానికి సంబంధించి ఇప్పటివరకు హవేలీ ఘనపూర్ మండలంలో 68 దరఖాస్తు స్వీకరించడం జరిగిందని, ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి కింద సొంత వ్యాపారాల స్థాపనకు ప్రభుత్వం రాయితీ అందించనుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం అందించి వ్యాపారాల్లో రాణించేందుకు రాయితీని పొందవచ్చని తెలిపారు. రాజీవ్ యువ వికాస పథకంలో సుమారు 75 రకాల యూనిట్ల ఏర్పాట్లుకు పథకాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. జిల్లా స్థాయిలో నోడల్ అధికారిగా డిఆర్డీవో ఉంటారని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన యువతీ యువకులు ప్రభుత్వ అధికారిక వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్‌లో దరఖాస్తు చసుకోవాలన్నారు. ప్రింట్ తీసిన దరఖాస్తును ఎంపిడిఓ, మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్‌కు అందచేయాలని తెలిపారు. జిల్లాకు చెందిన దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారై, పరిమిత ఆదాయ వనరుల గల బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనారిటీ యువత రేషన్, పాన్ కార్డు ఫోన్ నెంబర్, ఫొటో, ఆధార్ కార్డ్, కుల, ఆదాయ, ధ్రువీ కరణ పత్రాలను దరఖాస్తులో నమోదు చేయాలన్నారు.ఈ దరఖాస్తులు స్వీకరణకు ఆఖరు 5వ తేదీ వరకు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మీసేవ సెంటర్ నిర్వాహకులు నోముల ప్రవీణ్, రాము తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ దగ్గర దుర్వాసన

- భరించలేకపోతున్నామంటున్న కాలనీవాసులు
- అధికారుల తప్పిదమా, గుత్తేదార్ నిర్లక్ష్యమా
- మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఆందోళన

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



గత ప్రభుత్వం నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేపడితే మురికి కాలువ నిర్మాణం అస్తవ్యస్తంగా ఉండడంతో దుర్వాసన భరించలేకపోతున్నామని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్‌ల వద్ద దుర్వాసనను లబ్ధిదారులు అధికారులకు సమస్య తెలిపినా పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఇళ్లలో నుంచి వెలుపడే మురుగునీరు ఇళ్ల వద్దనే నిలుస్తున్నాయని, గతంలో ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా మురికి కాలువ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని, మురికి కాలువల నిర్మాణం చేపట్టినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఇళ్లలో నుంచి వెళ్లాల్సిన మురుగునీరు తిరిగి ఇళ్ల వద్దకు వచ్చేలా మురుగు కాలువ నిర్మించారని ఆరోపించారు. దీంతో ఇళ్ల వద్దనే మురుగునీరు నిలుస్తుందని, వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటున్నామని, రాత్రి సమయాల్లో దుర్వాసన, దోమలతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మురికి కాలువ నిర్మాణం చేపట్టేటప్పుడు అధికారులు చేసిన తప్పిదం వల్లనే నిత్యం ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఆరోపించారు. మురికి కాలువ నిర్మాణం చేపట్టేటప్పుడు సంబంధించి ఏ, ఈ ఇక్కడికి వచ్చి చూడలేదని, గుత్తేదారు తమ ఇష్టం వచ్చినట్టుగా నిర్మాణం చేపట్టడం వలన మురుగునీరు తమ ఇళ్లల్లోకి వచ్చి మరింత దుర్వాసన వస్తుందని వాపోయారు. సంబంధిత ఉన్నత అధికారులు మురికి కాలువ నిర్మాణం చేపటంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు వెంకటి, అజయ్,ఎల్లప్ప, సాయిలు, సతీష్ , మహేష్ తదితరులు ఉన్నారు.

ఉమా కేదారేశ్వర క్షేత్రంలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

- 58 మంది దంపతులతో సామూహిక సత్యనారాయణ వ్రతాలు
- పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

నవతెలంగాణ-పాపన్నపేట



మండల పరిధిలోని నాగసాని పల్లి గ్రామంలో వెలిసిన శ్రీ ఉమాకేదారేశ్వరక్షేత్రంలో 42వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం శ్రీ మాధవనంద సరస్వతి స్వామి వారి ఆధ్వర్యంలో 58 మంది దంపతులతో సామూహిక సత్యనారాయణ వ్రతం వేద పండితులచే నిర్వహించారు. ఆలయ అర్చకులు సంతయిపేట రాజశేఖర్ శర్మ ఉదయం 6 గంటల మంటప ప్రవేశం, పుణ్యాహవచనం.10 నుంచి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, కుంకుమార్చన, మంగలహారతి, మంత్రపుష్పం, మహనైవేద్యం, తీర్థ ప్రసాదలు అందజేశారు. ఈ కార్యక్రమానికి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాధవనంద స్వామివారిని దర్శించుకుని ఆయన ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమలో గ్రామపెద్దలు అర్చక బృందం తదితరులు పాల్గొన్నారు.

ఛలో ఢిల్లీకి బయలుదేరిన బీసీ సంఘం నాయకులు

నవతెలంగాణ-నార్సింగి

దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని, తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఈ పార్లమెంటు సమావేశాలలోనే ప్రవేశ పెట్టాలని, ఢిల్లీ జంతర్ మంతర్‌లో ఏప్రిల్ 2న ధర్నా చేపట్టనున్నారు. సోమవారం ఉదయం పెద్దఎత్తున ఢిల్లీ బయలుదేరి వెళ్లామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్ తెలిపారు. పోరు గర్జన కార్యక్రమానికి పార్టీలకతీతంగా తరలివెళ్తున్నామన్నారు. ఇది బీసీల సామాజిక హక్కు అని అన్నారు. బీసీలు అంతా ఏకమై మన హక్కులను సాధించుకుందామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు మెదక్ జిల్లా అధ్యక్షుడు పోచమ్మల గణేష్, మండల బీసీ నాయకులు గుర్రాల సుధాకర్, శ్రీనివాస్, మోతిలాల్, తదితర బీసీ నాయకులు బయలుదేరారు.



ప్రపంచ శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు















నవతెలంగాణ-శివ్వంపేట

మండల వ్యాప్తంగా రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లిం, మైనార్టీ సోదరులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని అల్లీపూర్, రత్నాపూర్, పిల్లుట్ల, శివ్వంపేట, గూడూరు, మగ్దుంపూర్, దొంతి, గుండ్ల పల్లి, శబాష్ పల్లి, గంగాయి పల్లి, బిజిలీపూర్, గోమారం, నవాబ్ పేట, చిన్నగొట్టిముక్కుల గ్రామాలలో ముస్లిం సోదరులు సోమవారం రంజాన్ వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయమే ముస్లిం సోదరులంతా ఈద్గాల వద్ద సామూహిక మత ప్రార్థనలు నిర్వహించి ఒకరికొకరు ఆలింగనం చేసుకుని, రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ముస్లిం, మైనార్టీ సోదరులకు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ ఎంపీపీ హరికృష్ణ, వైస్ మాజీ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త, గ్రంధాలయ మాజీ చైర్మెన్ చంద్రాగౌడ్, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు హంసాన్ పల్లి నర్సింహా రెడ్డి, మొలుగు నాగేశ్వరరావు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త, పీఎసీఎస్ చైర్మెన్ చింతల వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మెన్ వేణుగోపాల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఉమాలక్ష్మీకాంతం, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, జంగం వెంకటేష్, వారాల గణేష్, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పెద్దపులి రవి, ప్రధానకార్యదర్శి గుల్లయ్యగారి సుదర్శన్ రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.

నవతెలంగాణ-నార్సింగి

నెలవంక కనబడినాక ముస్లింలు సోమవారం ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రంజాన్ పండుగకు ఈద్ ఉల్ ఫితర్ అని కూడా అంటారు. ఫితర్ అంటే దానం అని అర్థం. పండుగ నమాజ్ కు ముందు దానం చేయాలని నియమం. రంజాన్ పండుగకు ముందు జకాత్ కూడా ఇస్తారు. జకాత్ ధనిక వర్గం వారు తప్పనిసరిగా ఇవ్వాలి. తమ సంపదలో నుంచి రెండున్నర శాతం అర్హులైన పేదలకు దానం చేయాలని ఇస్లాం మతంలో స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. పెద్దల వద్ద పిల్లలు దీవెనలు తీసుకుంటూ అలయ్ బలయ్‌తో శుభాకాంక్షలు తెలుపుతూ రంజాన్‌ను చేసుకున్నారు. ఈద్ నమాజ్ కొరకు ప్రతి ఈద్గాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తారు. మండల కేంద్రంలోని నార్సింగి ఈద్గాహ్‌లో జామియా మస్జిద్ కమిటీ అధ్యక్షుడు చాంద్ ఖురేషి, కమిటీ సభ్యుడు అబ్దుల్ ఖాదర్, ప్రధాన కార్యదర్శి రబ్బానీ, అకౌంటెంట్ సలీం షేక్‌ల ఆధ్వర్యంలో ప్రార్థనల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జామియా మస్జిద్ ఇమామ్ అహ్మద్ రజా బోధనలు, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఇటీవల మయన్మార్, మలేషియాలో సంభవించిన భూకంపాల బాధితుల కోసం, పాలస్తీనా ప్రజల కోసం, ప్రపంచ శాంతి, లోకంలో జరుగుతున్న అరాచకాలను అరికట్టాలని, సోదర భావాన్ని అందరిలో నింపాలని అల్లాహ్‌ను ప్రార్థించారు. ఈ సందర్భంగా పండుగ చేసుకుంటున్న ముస్లిం సోదరులకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, మాజీ వైస్ ఎంపీపీ ఆకుల మల్లేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకుడు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ యెన్నం రాజేందర్ రెడ్డి, టెలికాం బోర్డు సభ్యుడు అంచనూరి రాజేష్, మైనారిటీ నాయకులు ఫరీద్, జమీర్, జహీర్, ఇంతియాజ్, గౌస్, సాదక్, బాఖర్ పాషా తదితరులు ఈద్గా ఆవరణలో శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ-నిజాంపేట్

మండల పరిధిలోని గ్రామాలలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గత 30 రోజులుగా కఠోర ఉపవాస దీక్షలు నిర్వహించి, సోమవారం రంజాన్ పండుగ వేడుకలు నిర్వహించి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం అలాయ్ బలాయ్ కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసి అల్లా ఓ అక్బర్ అంటూ వారి ఆరాధ్య దైవాన్ని వేడుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ పండుగ వేడుకలు నెల రోజులపాటు నిర్వహిస్తామన్నారు. అల్లా దయవల్ల తెలంగాణ ప్రజలు బాగుండాలని వారు ప్రార్థనలో వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో జనాబ్, అబ్దుల్, అస్గర్, నజీరుద్దీన్, తలహ, బాబు మియా, షాదుల్, పాషా భాయ్, కుల పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-టేక్మాల్

మండల కేంద్రమైన టేక్మాల్‌లో పవిత్ర రంజాన్ మాసం ముగియడంతో ఉపవాస దీక్షలు ముగించిన అనంతరం ఈద్గాల వద్ద ప్రార్థన చేసిన, ముస్లింలు బయటకు వచ్చి ఒకరికొకరు ఈద్ ముబారక్ అభినందనలు తెలుపుకుంటున్న ముస్లిం సోదరులు అనంతరం ముస్లిం సోదరులు దర్గా వద్ద ఒకరికి ఒకరు పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి హాస్టల్ గడ్డ ఈద్గాలో రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం మత పెద్దలు రంజాన్ ప్రత్యేకతను తెలియజేశారు. ప్రార్థన అనంతరం ఒకరినొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు హాజరయ్యారు.

నవతెలంగాణ-నర్సాపూర్

ముస్లింలు ఎంతో పవిత్రంగా ఉపవాస దీక్షలు చేపట్టిన అనంతరం సోమవారం రంజాన్ పర్వదిన వేడుకలను ఘనంగా చేసుకున్నారు. నర్సాపూర్ పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లింలు ప్రార్థనలు చేస్తున్న ఈద్గా వద్దకు ఎమ్మెల్యే సునీత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్‌లు వేరువేరుగా హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు మాజీ మున్సిపాల్ చైర్మన్ అశోక్ గౌడ్, నహీముద్దీన్, పంబల బిక్షపతి, సూరారం నరసింహులు, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీలోని ముస్లిం సోదరులు ఈద్గా వద్ద ప్రార్థనలు చేసి రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తూప్రాన్ మున్సిపల్ మాజీ తాజా మాజీ తొలి చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ కలిసి మైనార్టీ సోదరులకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఈద్గా వద్ద పట్టణంలోని మైనార్టీ సోదరులు యువకులు, చిన్నారులు పవిత్రమైన ప్రార్థనలు చేశారు. రంజాన్ పండుగ ఎంతో పవిత్రంగా నిర్వహిస్తారు. మైనార్టీ సోదరులు 41 రోజులు ఉపవాస దీక్షలు పూర్తి అయిన సందర్భంగా రంజాన్ పండుగను ఎంతో ప్రాముఖ్యతతో కూడిన పవిత్రమైన పండుగలాగా కలిసిమెలిసి అలైబలై తీసుకొని ఒకరికొకరం పండగ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ, రంజాన్ పండగ వేడుకలను నిర్వహించు కుంటామని మైనార్టీ సోదరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లెర్ల రవీంద్ర గుప్తా, మాజీ కౌన్సిలర్ శ్రీశైలం గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉమర్, గుజ మహేష్, మైనార్టీ సోదరులు, చిన్నారులు, పెద్దలు, మత బోధకులు, తదితరులు పాల్గొన్నారు.

దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నేత పుల్లగూర లక్ష్మారెడ్డి అన్నారు. మాజీ కౌన్సిలర్ చంద్రయ్య ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ముఖ్యఅతిథిగా హాజరై సోమవారం ప్రారంభించారు. వేసవిలో ఇలాంటి చలివేంద్రం కేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి, వారాల వెంకటయ్య, దీనానాథ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డిలోని వాసవిక్లబ్ ఆధ్వర్యంలో పాతబస్టాండ్‌లో సోమవారం 500 మందికి మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అంతర్జాతీయ అడ్మినిస్ట్రేషన్ ఉపాధ్యక్షులు చంద శ్రీధర్, గవర్నర్ ఇరుకుల్ల ప్రదీప్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొంపల్లి విద్యాసాగర్, అంతర్జాతీయ కో -ఆర్డినేటర్ నామ భాస్కర్ , జోన్ చైర్మన్ నామ పద్మ న్యాల అనురాధ, గుడికందుల రాజు, మునిగాల సచిత్ర సభ్యులు పాల్గొన్నారు.



దౌల్తాబాద్‌లో ఘనంగా రంజాన్

నవతెలంగాణ-దౌల్తాబాద్



రంజాన్ పర్వదినం పురస్కరించుకుని ముస్లిం సోదరులు దౌల్తాబాద్ మండల పరిధిలోని పలు గ్రామాలలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రంజాన్ పండుగ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు మజీద్‌లు, ఈద్గా మైదానంలో ఉదయం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులు పిల్లలు, పెద్దలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. భారత దేశ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాహ్ కోరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ గొప్ప మాసంలో కఠోర ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక. ప్రపంచవ్యాప్తంగా చేసుకునే అతిపెద్ద గొప్ప పండుగ రంజాన్. చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్. ఈ పవిత్ర మాసం దీక్షలు , ప్రేమ, దయ సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుంది. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ, దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది. అహ్మద్ నగర్‌లో రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గాలో ముస్లింలందరు నల్ల బ్యాడ్జీలు ధరించి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకతగా నినాదాలు చేశారు. బీఆర్ఎస్ దౌల్తాబాద్ మండల అధ్యక్షులు రహీముద్దీన్, ముస్లిం మత పెద్దలు సాబీర్, నసిరుద్దీన్, ముక్తార్, అంజద్,సిద్దిక్ అసద్, షఫీయోద్దీన్, ఖలీల్, నహీం అజార్, నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దాహార్తి తీర్చడం గొప్ప విషయం

- టూరిజం మాజీ చైర్మన్ శ్రీనివాస్ గుప్త

నవతెలంగాణ-గజ్వేల్



ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు ఉపయోగపడతాయని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో-కన్వీనర్ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. సోమవారం గజ్వేల్‌లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో అమర నాగేందర్ సౌజన్యంతో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మెన్ ఎన్‌సీ రాజమౌళి, మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, నంగునూరి సత్యనారాయణ, తదితరులతో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించిన అయన ప్రారంభించారు. అనంతరం సీతారామ ఉమామహేశ్వర ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ఎన్ సీ రాజమౌళి కుటుంబ సభ్యుల సౌజన్యంతో శివాలయానికి రిచ్యువల్ బెల్ ని (గుడి గంట) బహూకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి, నిర్మాణంలో ఉన్న శ్రీ కమలం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణ పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అత్తెల్లి కిషన్, ఆదిమూలం నారాయణ, జె శేఖర్,ప్రసాద్, సామ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన హరీశ్‌రావు

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలం గట్ల మల్యాల గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్, రాష్ట్ర ఆయిల్ ఫామ్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి తండ్రి మల్లారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సోమవారం పరామర్శించారు. మల్లారెడ్డి చిత్ర పటానికి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, సొసైటీ చైర్మెన్లు కోల రమేశ్ గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు





నవతెలంగాణ-మర్కుక్

మండలలోని పలు గ్రామాల్లో ముస్లింలు సోదరులు రంజాన్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహిం చారు. ఉదయమే నూతన వస్త్రాలను దరించి ఈద్ దర్గాల వద్దకు వెళ్ళి ప్రత్యేక ప్రార్ధన నిర్వహించి, ఒక్కరి నొక్కరూ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు ఆసిఫ్,లతీఫ్, గౌస్ ఖాన్, జహంగీర్, కాసీం, రజీమ్, అప్సర్, బాబా, అన్వార్, దస్తగిరి, ఆఫ్జాల్, మొహమ్మద్, గౌస్, తదితరులున్నారు.

ఢిల్లీ పోరుగర్జనకు బైలు దేరిన మెదక్ జిల్లా బీసీ సంగం నేతలు



నవతెలంగాణ-గజ్వేల్

ఢిల్లీ లో బీసీ పోరుఘర్జనకు మెదక్ జిల్లా బీసీ సంగం నేతలు పెద్ద ఎత్తున ఢిల్లీ కీ బయలు దేరీ వెళ్లారు. తెలంగాణ సర్కారు బీసీ ల కోసం ప్రవేశ పెట్టిన 42 శాతం పార్లమెంటు లో ప్రవేశ పెట్టాలని, తర, తరాలుగా అగ్రవర్ణాల చేతిలో బీసీ లను ఓట్లు వేసే యంత్రాలు గా జండా మోసే కూలీలుగా మార్చారని, ఇప్పటికైనా చట్ట సభల్లో జనాభా ధమాషా ప్రకారం సీట్లు కేటాయించాలని, మే మెంతో మాకు అంత దిశగా వాటా ఇవ్వాలని వారు డిమాండు చేసారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా సుమారు 100 మంది బీసీ ప్రతినిధులు ఢిల్లీ కీ బయలు దేరీ వెళ్లారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బీసీ వైస్ ప్రెసిడెంట్ చిన్న లింగ్ మళ్ళీ ఖార్జున్ గౌడ్, బీసీ సంఘం సెక్రటరీ యాదగిరి యాదవ్, బీసీ సంఘం నర్సాపూర్ ఇంచార్జ్ నరేందర్ గౌడ్, పాల్గొన్నారు.

మిత్రుని కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు



నవతెలంగాణ-నంగునూరు

మృతి చెందిన మిత్రుని కుటుంబానికి రూ.4 వేల ఆర్థిక సాయాన్ని అందజేసి అండగా నిలిచారు. నంగునూరు మండల కేంద్రానికి చెందిన ఎడ్ల పోచయ్య (35) అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. విషయాన్ని తెలుసుకున్న చిన్న నాటి స్నేహితులు వారి కుటుంబానికి తమ వంతు సహాయంగా వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి తమవంతుగా నాలుగు వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాపి గారి నరేశ్, కొండిల్ల రాజు, కోల నరేశ్,వినోద్,భాను, బాపు రాజు,యూసుఫ్,అనరాజు రాజు పాల్గొన్నారు.

మైనారిటీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



నవతెలంగాణ-సిద్దిపేట

మరో 10 సంవత్సరాల పాటు అల్లాహ్ దయ, మీ దీవెనలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అందించాలనీ, మైనార్టీల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. పట్టణంలో రంజాన్ పండుగ సందర్భంగా గద్ద బొమ్మ వద్ద ఉన్న మసీదులో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. రంజాన్ పండుగ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు, పూజల హరికృష్ణలు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అత్తు ఇమామ్ నివాసానికి వెళ్లి ఆయనకు, ఆయన కుటుంబ సభ్యులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ చెందిన మైనార్టీ నాయకులకు ఇంటికి వెళ్లి పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గ్రామాలలో ఘనంగా పవిత్ర రంజాన్ వేడుకలు

నవతెలంగాణ-రాయపోల్



రంజాన్ పర్వదినం పురస్కరించుకుని ముస్లిం సోదరులు అంగరంగ వైభవంగా రాయపోల్ మండల పరిధిలోని పలు గ్రామాలలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రంజాన్ పండుగ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు మజీద్ లు, ఈద్గా మైదానంలో ఉదయం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సోమవారం రాయపోల్ మండలంలోని మంతూరు, రాంసాగర్, సయ్యద్ నగర్, రాయపోల్ తదితర గ్రామాల్లో రంజాన్ పండుగను సంబరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులు పిల్లలు, పెద్దలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలిజేసుకున్నారు. అల్లా దయతో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ముస్లింలు ప్రార్థిస్తారు. ముస్లిం సోదరులు చేసే ప్రార్థనలు సఫలం కావాలని, అల్లా దీవెనలతో రాష్ట్ర ప్రజలకు సకల శుభాలు కలగాలని వారు ఆకాంక్షిస్తారు.

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని మసీదు యందు ముస్లీం సోదరులు రంజాన్ పర్వదిన వేడుకలను సోమవారం ప్రత్యేక ప్రార్థనలతో నిర్వహించుకున్నారు.అనంతరం ఒకరికొకరు అలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలిజేసుకున్నారు. వడ్లూర్ గ్రామంలోని ఈద్గ యందు ముస్లీం సోదరులు ప్రత్యేక నమాజ్ నిర్వహించి రంజాన్ పండుగ వేడుకలను నిర్వహించుకున్నారు.

పేకాటతో కుటుంబాలు చిన్నాభిన్నం



పేకాటతో కుటుంబాలు చిన్నాభిన్నం

నవతెలంగాణ-గజ్వేల్

పేకాట, మత్తు పదార్థాల వలన అనేక జీవితాలు చిన్న భిన్నం అయి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి. వీటి వలన గజ్వేల్ ప్రాంతంలో చిన్న పిల్లలు అనాధలుగా మారారు. జీవన ఆధారంగా ఏదో ఒక వృత్తి చేస్తూ ప్రవృత్తిగా పేకాటను ఎంచుకొని గ్రామ సమీపం బావులు, ఇటుక బట్టీలు, వ్యవసాయ క్షేత్రాలు, చెట్లు గుట్టలు పేకాటకు స్థావరాలుగా మార్చుకుంటున్నారు. నిత్యం రాత్రి మొదులుకొని తెల్లవారుజాము వరకు ఫోన్‌లు ఆఫ్లైన్లో పెట్టి పేకాట ఆడుతున్నారు. కుటుంబ సభ్యులు, భార్య పిల్లలు ఫోన్లు చేసిన ఎత్తకపోవడంతో పాటు ఫలానా డ్యూటీకి వెళ్లాను, ఫలానా పనికి వెళ్లాను పైగా జవాబు వాట్సాప్ ద్వారా పంపిస్తున్నారు. రాత్రి కూడా అక్కడనే నిద్రపోయి చట్ట విరుద్ధమైన పనులకు ఒడి కడుతున్నారు. దీంతో పాటు డ్రగ్స్, మందు పానీయాలకు అలవాటు పడుతున్నారు. ఉద్యోగాలు, వ్యాపారాలు చేసే వారు ఎక్కువ శాతం నిమగ్నమై జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.

హైదరాబాదు నుంచి విలాస జీవితానికి అలవాటు పడ్డ కొంత ఉపశమనం కావడానికి గ్రామీణ ప్రాంతానికి పేకాట కోసం వస్తున్నారు. కొందరు వ్యవసాయ క్షేత్రాలను, పౌల్ట్రీ ఫారాలను, మేకల ఫారం తదితర వాటిని ఏర్పాటు చేసుకొని అక్కడే తెలిసిన వ్యక్తులను రప్పించుకొని పేకాట ఆడుతున్నారు. అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారుస్తున్నారు. గజ్వేల్ నియోజకవర్గం వంటిమామిడి నుంచి చివరి దుద్దెడా వరకు అనేక స్థావరాలను ఏర్పాటు చేసుకున్నారు. సిద్దిపేట ప్రాంతంలో సైతం మరో వంద వరకు నిర్వాహకులు అంటున్నారు. దాదాపు 100కు పైగా వ్యవసాయ క్షేత్రాలు ఇక్కడ ప్రాంతంలో ఉన్నాయి. పోలీసులు తరచుగా దాడులు చేస్తూ అనేక కేసులు నమోదు చేసిన పేకాట మాత్రం ఆగడం లేదు. కొంత రాజకీయ పలుకుబడి సైతం పేకాట వెనుక ఉండటం అరెస్టు చేయగానే క్షణాల్లో నామమాత్రం కేసులను నమోదు చేసి నాయకుల ఒత్తిడికి వదిలేస్తున్నారు. పేకాటలో ఉద్యోగులు, జర్నలిస్టులు, వ్యాపారులు కాకుండా రాజకీయ నాయకులు కూడా చాలా చోట్ల పేకాటలో భాగస్వామ్యం అవుతున్నారు.

కేసులు స్వాధీనం

2023లో 26 కేసులు నమోదులో162 మందుపై కేసు నమోదు చేశారు. రూ8,51,895 సొత్తును స్వాధీనం చేసుకున్నారు. 2024లో 10 కేసులు చెయ్యగా 49 మంది దొరికారు. రూ 3,87,470 సొత్తును స్వాధీనం తీసుకున్నారు. ఇంటిలో కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేకాట వద్ద మాత్రం లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయి. పేకాటలో మూడు ముక్కలు, రమ్మీ, అందరు బార్ అటువంటి గేమ్స్ ఆడుతున్నారు. డబ్బులు అందుబాటు లేకపోతే ఫోన్ పే, గూగుల్ పే అనేక సాంకేతిక రూపంలో డబ్బులు చెల్లిస్తున్నారు. ఒక్కొక్కసారి రూ.70 వేల రూపాయల నుంచి లక్ష వరకు పెట్టి ఆడుతున్నారు. పేకాట ఆడుతున్న వారిని పోలీసులు బాట పట్టిస్తున్న మరో మార్గంలో ఆటను ఎంచుకుంటున్నారు.

మచ్చుకు కొన్ని సంఘటనలు.

గజ్వేల్ పట్టణానికి చెందిన 25 ఏళ్ల యువకుడు భార్య పిల్లలను వదిలి రాత్రి వరకు పేకాట ఆడి చివరికి ప్రాణాలు వదిలారు. మరో సంఘటనలో నారాయణ అనే వ్యక్తి కొన్ని దశాబ్దాలుగా పేకాటలో రాణించి చివరకు అప్పులై ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. నర్సింలు అనే వ్యక్తి ఎంచుకున్న వృత్తి వద్దనే ఇద్దరు ముగ్గురిని రప్పించుకొని పేకాట ఆడుతూ లక్షల రూపాయలు అప్పులపాలై చివరకు పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఇలా అనేక సంఘటనలు గజ్వేల్, సిద్దిపేట, ప్రాంతాల్లో అనేకమంది ఉద్యోగులు, వ్యాపారులు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు ఉన్నాయి.

వ్యవసాయ కళాశాల తలమానికం

- కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి
- సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-బెజ్జంకి

మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అంకుటిత కృషితో మంజూరైన వ్యవసాయ కళాశాల మండలానికి తలమానికమని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి కొనియాడారు. మండల పరిధిలోని గాగీల్లపూర్ గ్రామ శివారులో ఏర్పాటుచేయనున్న వ్యవసాయ కళాశాలకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏఎంసీ చైర్మెన్ పులి క్రిష్ణ, మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం చేశారు. నియోజకవర్గ ప్రజలకు కనీస వసతులు విద్య, వైద్య, రవాణ, ఉపాధి అవకాశాల కల్పించేందుకు ఎమ్మెల్యే ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని, వ్యవసాయ కళాశాలతో మండల రైతాంగానికి ఉపయోగకరమని రత్నాకర్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. వ్యవసాయ కళాశాలను మంజూరీ చేసిన సీఎంకు, ఎమ్మెల్యేకు మండల ప్రజల పక్షాన రత్నాకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఏఎంసీ వైస్ చైర్మెన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మెన్ జెల్లా ప్రభాకర్, ఏఎంసీ డైరెక్టర్లు,నాయకులు అక్కరవేణి పోచయ్య, రొడ్డ మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



నవతెలంగాణ-తొగుట

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం అని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం దుబ్బాక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండ లంలోని జప్తి లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన దుంపలపల్లి యాదగిరి రూ.30 వేలు, లింగంపేట గ్రామానికి చెందిన దాసరి కనకవ్వ రూ. 16,500, ఘనాపూర్ గ్రామానికి చెందిన గంగసాని మల్లారెడ్డి రూ.27,500 చెక్కులు బాదితులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రమాదాల బారిన పడిన ఆసుపత్రిలో చికిత్స చేసుకున్న బాధి తులకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సిలివెరి మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ కొమ్ము శరత్ బాబు, ఆత్మ కమిటీ డైరక్టర్ దూలం బైరా గౌడ్, బీఆర్ఎస్ నాయకులు మంగ యాద గిరి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్

మండల పరిధిలోనీ దౌలాపూర్ తీగుల్ నర్సాపూర్, తిమ్మాపూర్ గ్రామాల బాధితులు కాదుర్ల యశ్వంత్, కందుకూరి కర్ణాకర్, మాసపాక లక్ష్మి, తుప్ప ఐలమ్‌లకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేయించారు. బాధితులకు మంజూరైన చెక్కులను సోమవారం కదుర్ల యశ్వంత్ రూ.13,500, కందుకూరి కరుణాకర్ రూ. 34,500 , మాసపాక లక్ష్మి రూ. 18,500, తుప్ప ఐలమ్ రూ. 60,000, చెక్కులను కొండపోచమ్మ మాజీ చైర్మన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి అందజేశారు. వీరితో పాటుగా మాజీ ఉప సర్పంచ్లు జూపల్లి భాస్కర్, కాదుర్ల రాజు, బీ ఆర్ యస్ గ్రామ శాఖ అధ్యక్షులు జూపల్లి మధు, కొండ పోచమ్మ మాజీ డైరెక్టర్ గీత నాగరాజు, ఉన్నారు.



ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు















నవతెలంగాణ-చేర్యాల: రంజాన్ పండుగ పర్వదినాన్ని సోమవారం చేర్యాల పట్టణ కేంద్రం తోపాటు మండల పరిధిలోని గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాల వద్ద ముస్లిం మైనార్టీలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.నెల రోజులు కఠిన ఉపవాస దీక్షల అనంతరం నిర్వహించుకునే రంజాన్ పండుగకు స్థానిక ఈద్గా వద్ద మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉదయం 8 గంటల నుండి ఈద్గా వద్దకు చేరుకొని 9 గంటలకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.పాడిపంటలు బాగా పండి ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆ అల్లా ను వేడుకున్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అంకుగారి శ్రీధర్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ ఖాజా తో పాటు పలువురు ఈద్గా వద్దకు చేరుకుని ముస్లిం మైనారిటీ సోదరు లకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. చేర్యాల మసీద్ కమిటీ అధ్యక్షులు మొహ మ్మద్ ముఖిమ్, కార్యదర్శి మొహమ్మద్ ఆదిల్ ,ఉపాధ్యక్షులు మొహమ్మద్ బబ్లు ఎజాజ్ , కమిటీ సభ్యులు మొహమ్మద్ సలీం పాషా , తాహెర్,హనీఫ్ ,ఫయీమ్ ఖురేషి తదితరు లు పాల్గొన్నారు.

మద్దూరు: మద్దూరు, దూల్మిట్ట, మండలంలో రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం ఈదుగా వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికి ఒకరు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

గజ్వేల్ : గజ్వేల్ పట్టణంలో ఘనంగా రంజాన్ పర్వదినం నిర్వహించుకున్నారు. సోమవారం జరిగిన రంజాన్ పర్వదినం కార్యక్రమంలో స్థానిక మదీనా మజీద్ సమీపంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఒకరిని ఒకరుఆ లింగం చేసుకొని శుభాకాంక్షలు తెలిజేసుకున్నారు.

కాంగ్రెస్‌లో.. రంజాన్ పండుగ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మెన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్ ఆధ్వర్యంలో మదీనా మజీద్ వద్ద ముస్లిం సోదరులను మత పెద్దలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మ కమిటీ చైర్మెన్ మల్లారెడ్డి, డైరెక్టర్లు బాబా, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో.. రంజాన్ పండుగ సందర్భంగా ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ ప్రతాపరెడ్డి ముస్లిం పెద్దలను ముస్లిం సోదరులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మాదాస శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ మల్లేశం పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. సోమవారంగజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం మైనారీలను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర రంజాన్ పండగ పర్వదినాన్ని పురస్కరిం చుకొని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ వంటేరు నరేందర్ రెడ్డి ఈద్గా మైదాన్ వద్ద ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ చైర్మెన్ సయ్యద్ మతీన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ వహీద్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజహర్, తదితరులు పాల్గొన్నారు.

నంగునూరు: నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సోమవారం రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముస్లింలు ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు అలై బలై చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. నంగునూరు మండల కేంద్రంలో ముస్లిం సోదరులకు మండల కో-ఆప్షన్ సభ్యులు ఎం.డి. రహీం పాషా, మాజి సర్పంచ్ దేవులపల్లి యాదగిరి, నాయకులు ఇమ్రాన్, జహీర్, నహీం, అజ్జు, సల్మాన్, షాకీర్ తదితరులు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ-మర్కుక్



మండలలోని పలు గ్రామాలలో ముస్లింలు సోదరులు రంజాన్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయమే నూతన వస్త్రాలను దరించి ఈద్ దర్గాల వద్దకు వెళ్ళి ప్రత్యేక ప్రార్థన నిర్వహించి ,ఒక్కరి నొక్కరూ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ముస్లిం సోదరులు ఆసిఫ్,లతీఫ్, గౌస్ ఖాన్, జహంగీర్, కాసీం, రజీమ్, అప్సర్, బాబా, అన్వార్, దస్తగిరి, ఆఫ్జాల్, మొహమ్మద్,గౌస్, తదితరులున్నారు.

కొండపాక : మండలంలో సోమవారం రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముస్లిం సోదరులు నూతన వస్త్రాలు ధరించి ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా దుద్దెడ గ్రామ ముస్లిం మైనారిటీ సంఘం అధ్యక్షులు పాషా మాట్లాడుతూ.. ప్రతివ్యక్తి దానగుణం కలిగి ఉండాలని, తమకు ఉన్నదాంట్లో ఎంతో కొంత భాగం దానం చేయడమే గొప్ప లక్ష్యంగా భగవంతుడు పేర్కొన్నారని గుర్తుచేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నూరుద్దీన్, క్యాషియర్ నవీద్, మాజీ అధ్యక్షులు మొయినుద్దీన్, రఫీయోద్దీన్, మా.ఉపాధ్యక్షులు మాజిద్ పాషా, సలహాదారులు సల్మాన్, కరీం, తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట : పట్టణంలో రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలను కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ తెలిపారు. పట్టణంలోని ఇక్బాల్ మినార్ దగ్గర ముస్లిం సోదరులకు ఆలింగనం చేసుకొంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అత్తు ఇమామ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంప మహేందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు ఘనంగా రంజాన్ వేడుకలు నిర్వహించుకున్నారు. సోమవారం ఉదయం ముస్లిం సోదరులు నూతన వస్త్రాలు ధరించి ఆయా గ్రామాలలో ఈద్గాహల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గ్రామాలలో ముస్లిం సోదరులకు గ్రామస్తులు శుభాకాంక్షలు తెలియజేశారు. మండల కేంద్రంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు.

నవతెలంగాణ-కోహెడ: మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయా ముస్లీం సోదరులు రంజాన్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ.. ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినమన్నారు. అలాగే సముద్రాల, బస్వాపూర్, శనిగరం, తంగళ్లపల్లి, వరికోలు, రామచంద్రపూర్, షేర్‌అలీనగర్ తదితర గ్రామాల్లో రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లీం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.







నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం | 01 ఏప్రిల్ 2025 | www.navatelangana.com

పేద ప్రజల పండగ సీఎం రిలీఫ్ ఫండ్

-మార్కెట్ వైస్ చైర్మెన్, మండల అధ్యక్షుడు బంక చందు

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్



పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుందని హుస్నాబాద్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు, మార్కెట్ వైస్ చైర్మెన్ బంక చందు అన్నారు. సోమవారం హుస్నాబాద్ మండలంలోని గాంధీనగర్, తోటపల్లి ,వంగరమయ్యపల్లి, నాగారం తో పాటు పలు గ్రామాలలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 గ్రామాలలో 26 చెక్కుల రూ.8 లక్షల వేల 500 రూపాయల చెక్కులను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సంఘ కుమార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మిషన్ కాంపౌండ్ భూములను అమ్మాలని చూస్తే చట్టరీత్య చర్యలు

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల పట్టణంలో ఉన్న కోట్ల విలువైన మిషన్ కాంపౌండ్ భూములను అమ్మాలని చూసినా, ఏదైనా లావాదేవీలు జరిపిన చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఆస్తుల పరిరక్షణ కమిటీ చైర్మెన్ అందె విజయ్ కుమార్ హెచ్చరించారు. ఇండియా మిషన్ ఆస్తుల పరిరక్షణ కమిటీ సమావేశం సోమవారం పట్టణ కేంద్రంలోని మిషన్ కాంపౌండ్‌లో అందె విజయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ.. భూములకు సంబంధించిన పూర్తి అధికారాలు ఆస్తుల పరిరక్షణ కమిటికే ఉన్నాయన్నారు. ఏవైనా విషయాలు ఉంటే కమిటీ దృష్టికి తీసుకురావాలని చేర్యాల ప్రజలను కోరారు. ఈ సమావేశంలో 25 మంది కమిటీ సభ్యులు పాల్గొన్నట్లు తెలిపారు.

గజ్వేల్ గ్రంథాలయంకు రాజకీయ గ్రహణం

నవతెలంగాణ-గజ్వేల్

నియోజకవర్గ కేంద్రమైన గజ్వేల్ పట్టణంలోని గ్రంథాలయం శిథిలాస్తం కావడం వల్ల నూతన భవనాన్ని నిర్మించేందుకు గత ప్రభుత్వం రూ.2 కోట్లు మంజూరు చేసింది. ఆ నిధులతో నూతన భవనాన్ని నిర్మించేందుకు మున్సిపల్ పాలకవర్గం మధ్యన ఏర్పడ్డ విభేదాలతో వాయిదా పడుతూ చివరకు నిధులు ల్యాప్స్ వరకు చేరింది. మున్సిపల్ మాజీ చైర్మెన్ రాజమౌళి పాత ఐసీడీఎస్ భవనం వద్ద నిర్మిందామని పట్టుపట్టగా వార్డు కౌన్సిల్ సభ్యులు కూరాకుల శ్రీనివాస్, పాతబస్తీ నాయకులు పలువురు పాత శిథిలావస్థలో ఉన్న భవనం కూల్చివేసి నిర్మించాలని చెప్పడంతో పాటు బీఆర్ఎస్ అధికారం కోల్పోయింది, మున్సిపల్ పాలకవర్గం పదవి కాలం కూడా ముగిసింది. దీంతో రెండు కోట్ల నిధులు వెనుకకు మళ్లీ పోయాయి. గతంలో గ్రంథాల సంస్థ చైర్మెన్ గా పనిచేసిన ప్రభాకర్ రెడ్డి దృష్టికి అనేకసార్లు పాతబస్తీ నాయకులు, ప్రజలు తీసుకపోయినా తుది నిర్ణయం స్థానికుల అభిప్రాయంతో నిర్మాణం చేపడతామని చెప్పారు. చివరకు శిథిలావస్థ భవనంలోనే గ్రంథాలయం కొనసాగుతున్న క్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి జోక్యం చేసుకొని పాత మున్సిపల్ భవనంలోకి మార్చేందుకు సూచనలు చేశారు. దీంతో మున్సిపల్ పాత భవనంలో ప్రస్తుతం గ్రంథాలయం సాగుతుంది.

రెండు చోట్ల గ్రంథాలయాలు..

గజ్వేల్, ప్రజ్ఞాపూర్‌లో రెండు చోట్ల గ్రంథాలయాలు ఉన్నాయి. రోజుకు వందమందికి పైగా పాఠకులు వస్తుంటారు. ఇక్కడ దాదాపు 16 పుస్తకాలు ఉన్నాయి. ప్రజ్ఞాపూర్ 2800 పుస్తకాలు ఉండగా, రోజుకు 25 మంది పైగా పాఠకులు వస్తారు. ఈ రెండు గ్రంథాలయాలు దాదాపు 40 ఏళ్లుగా స్థానికంగా కొనసాగుతున్నాయి. ప్రజ్ఞాపూర్ గ్రామంలో గ్రంథాలయం పెంకుటి ఇంటిలో కొనసాగుతున్నాయి. ఊటీ పరీక్షలకు వెళ్లే విద్యార్థులు విశ్రాంతి ఉద్యోగులకు జ్ఞానం పంచేందుకు దోహదపడుతున్నాయని చెప్పాలి. స్థానిక నాయకత్వం ఏకతాటిపైనా లేకపోవడం వల్ల గజ్వేల్‌లో అనేక అభివృద్ధి కుంటూ పట్టింది. ఈ రెండు గ్రంథాలయం పరిస్థితి అధ్వానంగా ఉంది. విశాలమైన స్థలాలు ఉన్నప్పటికీ వాటిలో అన్ని అంగులతో పక్కా భవనాలను నిర్మించి సరిపడి సిబ్బందిని నియమించాలి. పోటీ పరీక్షలకు మరింత యువత ముందుకు వచ్చి చదువుకుంటారని స్థానికులు అంటున్నారు.



నిర్లక్ష్యంతోనే నిధులు వెనుకకు

-మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్

నిర్లక్ష్యంతోనే గ్రంథాలయంకు మంజూరైన రూ.2 కోట్ల నిధులు వెనుకకు వెళ్లిపోయాయి. స్థానిక నాయకత్వం, అధికారులు పట్టించుకోలేదు. ఇప్పుడున్న ప్రభుత్వం తిరిగి నిధులు తీసుకొచ్చి నిర్మిస్తే బాగుంటుంది.

బీఆర్ఎస్ సీనియర్ నాయకులను పరామర్శించిన ఎమ్మెల్యే

-ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్,గజ్వేల్

గజ్వేల్ మండలంలోని ధిలాల్ పూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి స్వల్ప అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరారు. ఆదివారం హాస్పిటల్ లో చికిత్స పొంది డిచార్జీ అయ్యారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వారి నివాసంలో పరామర్శించారు. అనారోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బిఆర్ఎస్ పార్టీకి సీనియర్ నాయకుల ఏమో ఎంతో అవసరం ఉంటుందని ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. వారి వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్, మాజీ జడ్పీటిసి పంగ మల్లేశం , సీనియర్ నాయకులు మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



గుర్తుతెలియని వాహనం ఢీకొని రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఎన్సాన్ పల్లి గ్రామ శివారులో చోటు చేసుకుంది. త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట పట్టణం కాళ్లకుంట కాలనీలో నివాసం ఉండే దమ్మి శ్రీనివాస్ (49), శనివారం రాత్రి తన కూతురు బాలమణిని అత్తగారి ఊరైన రాయపోల్ మండలం కొత్తపల్లిలో దింపి తన ఎక్సెల్ బండి పై సిద్దిపేట లోని ఇంటికి వస్తుండగా ప్రభుత్వ మెడికల్ కాలేజీకు వెళ్లే రోడ్డులో రాత్రి 11 గంటల సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి వెళ్లింది, తీవ్ర గాయాలతో ఉన్న ఆయనను స్థానికులు 108 సహాయంతో సిద్దిపేట ప్రభుత్వ హాస్పిటల్‌లో జాయిన్ చేయగా, కుటుంబ సభ్యులు అక్కడి నుంచి ప్రయివేట్ హాస్పిటల్‌కు తీసుకువెళ్లగా, చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మరణించినట్లు పోలీసులు తెలిపారు. అతని కొడుకు అశోక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

జాతర తై బజార్ వేలం ఆదాయం రూ.5,20,700

-2న తిరిగి లడ్డూ ప్రసాదం వేలం నిర్వహణ



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలో ప్రతి యేటా నిర్వహించనున్న లక్ష్మినరసింహ స్వామి బ్రహ్మోత్సవాల జాతరకు సోమవారం గ్రామ పంచాయతీ కార్యలయం వద్ద దేవాదాయ శాఖ పరిశీలకురాలు విజయలక్ష్మి అధ్వర్యంలో జాతర తై బజార్ వేలం నిర్వహించారు. వేలం ద్వార సుమారు రూ. 5,20,700 ఆదాయం సమకూదిందని, లడ్డూ ప్రసాదం వేలం తిరిగి 2న నిర్వహించినున్నట్టు విజయ లక్ష్మి తెలిపారు. ఆలయ కమిటి చైర్మెన్ జెల్లా ప్రభాకర్, ఈఓ విశ్వనాథశర్మ గ్రామస్తులు హజరయ్యారు.

అంబేద్కర్ యువజన సంఘాల హర్షం

నవతెలంగాణ-బెజ్జంకి

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి రోజును సెలవుదినంగా ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం ఈ నెల 27న ఉత్తర్వులు జారీ చేయడంపై మండలంలోని అయా గ్రామాల అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు సోమవారం హర్షం వ్యక్తం చేశారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పుట్టిన రోజుకు కేంద్ర ప్రభుత్వం అందించిన అరుదైన గౌరవమని నాయకులు కొనియాడారు.

మంద క్రిష్ణ మాదిగ పోరాటం మరువలేనిది



-వడ్లూర్ లో మంద క్రిష్ణ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-బెజ్జంకి

రాష్ట్ర శాసనసభలో మాదిగలకు 9 శాతం ఏస్సీ వర్గీకరణ బిల్లు అమోదానికి మంద క్రిష్ణ మాదిగ చేసిన అంకుటిత పోరాటం మరువలేనిదని వడ్లూర్ ఏమ్మార్పీఎస్ గ్రామ శాఖాధ్యక్షుడు మంకాల స్వామి ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర శాసనసభలో ఏస్సీ వర్గీకరణ బిల్లు అమోదం పొందిన సందర్భంగా సోమవారం మండల పరిధిలోని వడ్లూర్ గ్రామంలో ఏమ్మార్పీఎస్ అధ్వర్యంలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తా వద్ద మంద క్రిష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.మండల, గ్రామ ఏమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ సుధాకర్‌రెడ్డి కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని నాగసముద్రాల గ్రామ రేషన్‌డీలర్, అసోసియేషన్ జిల్లా కార్యదర్శి యాళ్ల సుధాకర్‌రెడ్డి ఇటీవల మృతి చెందగా సోమవారం ఆయన కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గవ్వ వంశీధర్‌రెడ్డి పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని తమ ప్రగాఢసానుభూతిని వ్యక్తం చేశారు. గత 30 ఏండ్లుగా రేషన్‌డీలర్‌గా సేవలందిస్తూ మంచి పేరు సంపాదించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యాళ్ళ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు వలుస సుభాష్, పిడిశెట్టి రాజు, మాజీ సర్పంచ్ చామంతుల రాజమల్లు, సందవేణి మల్లేషం, పూసల రాజశేఖర్, బాలకిషన్, తదితరులు పాల్గొన్నారు.

కూలీగా బీఆర్ఎస్ మహిళ నాయకురాళ్లు

-రజతోత్సవ సభకు స్వతహాగా తరలివెళ్లేందుకు సన్నద్ధం

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరిధిలోని లక్ష్మిపూర్ గ్రామంలో రైతు ముక్కీస బాల్ రెడ్డి సాగు చేసిన మొక్కజొన్న పంటలో సోమవారం మండల బీఆర్ఎస్ మహిళ నాయకురాల్లు కూలీ పనులు చేశారు. మహిళల నాయకురాలు కూలీ పని ద్వార సమకూరిన సుమారు రూ.10 వేలు నగదును ఈ నెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ భారీ బహిరంగ సభకు స్వతహాగా రవాణ ఖర్చులు భరించుకుని తరలివెళ్లేందుకు సన్నద్ధమయ్యామని మాజీ జెడ్పీటీసీ కనగండ్ల కవిత అన్నారు. మండలంలోని అయా గ్రామాల బీఆర్ఎస్ మహిళ నాయకురాల్లు పాల్గొన్నారు.

మహిళలకు రసమయి కృతజ్ఞతలు

బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభకు స్వతహాగా తరలివెళ్లేందుకు మండల మహిళ నాయకురాల్లు కూలీ పని చేసి వచ్చిన నగదుతో సంసిద్ధమవ్వడం శుభపరిణామమని, కూలీ పని చేసిన బీఆర్ఎస్ మహిళలకు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

దుద్దెడలో ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-కొండపాక



మండలంలోని దుద్దడలో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. త్రీ టౌన్ పోలీసులు అందించిన వివరాల ప్రకారం దుద్దెడ గ్రామానికి చెందిన రోడ్డ మల్లేశం (31) అనే యువకుడు గూడ్స్ వాహనం నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం తన వాహనం టైర్ పంక్చర్ చేపించుకొని వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. ఇంట్లో నుంచి ఉదయం వెళ్లిన మల్లేశం రాత్రి వరకు రాకపోయేసరికి భార్య అనూష తండ్రి శంబయ్య తల్లి ఎల్లవ్వ వెతికారు. ఎక్కడ కూడా ఆచూకీ లభించలేదు. అంతటా వెతుకు చుండగా రాత్రి సమయంలో వారి వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు ఉరి వేసుకుని వేలాడుతున్న విషయాన్ని మృతుని చిన్నాన్న లక్ష్మణ్ గుర్తించాడు. మల్లేశం కొద్దిరోజులుగా త్రాగుడుకు అలవాటు పడి అప్పులు ఎక్కువై మానసికంగా బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకోని చనిపోయినాడని భార్య అనూష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

పండుగలతో ప్రజల మధ్య ఐకమత్యం పెరుగుతుంది

నవతెలంగాణ-సిద్దిపేట



పండుగలతో ప్రజల మధ్య కుల, మతాలకతీతంగా ఐకమత్యం పెంపొందుతుందని, రంజాన్, దసరా ఇలా పండుగల సందర్భంగా మతాలకతీతంగా ప్రజల మధ్య సోదరా భావం పెంపొందుతుందని కాంగ్రెస్ నాయకులు, ఫస్ట్ ఫార్మర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చక్రధర్ గౌడ్ అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సోహెల్ నివాసంలో జరిగిన వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ నిరుపేదలను ఆదుకోవాలని, తాము సంపాదించిన దాంట్లో కొంత నైనా నిరుపేదల కోసం ఖర్చు చేయాలన్నారు. పండుగలు ప్రజల జీవితాలను కళావంతం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్యాదరి శివ, గొనేపల్లి శివ ప్రసాద్, పల్లె పర్శరాం, బొల్లం శ్రీకాంత్ గౌడ్, రాజంపేట రంజిత్ గౌడ్, మంగలరపు సాయి కృష్ణ, భారత్ రెడ్డి, నాగరాజు, ఆనంద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కష్టకాలంలో అండగా నిలవడమే నిజమైన స్నేహానికి నిదర్శనం

నవతెలంగాణ-రాయపోల్

స్నేహితుల కుటుంబాలు కష్టాల్లో ఉన్నప్పుడు మేమున్నామంటూ చేయూతనివ్వడమే నిజమైన స్నేహానికి నిదర్శనం. రాయపోల్ పదో తరగతి 2009- 2010 బ్యాచ్‌కి చెందిన స్నేహితుల్లో ఒకరైన రాయపోల్ గ్రామానికి చెందిన బొడ్డు భాస్కర్ గుండెపోటుతో ఇటీవల మృతి చెందాడు. సోమవారం వారి కుటుంబ సభ్యులను స్నేహితులు పరామర్శించి రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. వారికి ఇక ముందు కూడా చేదోడు వాదోడుగా ఉంటామని మనోధైర్యం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు బ్యాగరి స్వామీ,కొంగరి శ్రీనివాస్, తుడుం ఇంద్ర కరణ్,చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



రాజీవ్ యువ కిరణాల్లో దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలి

నవతెలంగాణ-సిద్దిపేట

రాజీవ్ యువ కిరణాలలో దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని టీఎస్‌డీజేఎస్‌సీ గౌరవ అధ్యక్షులు దండు శంకర్, గౌరవ సలహాదారులు శ్రీశైలం గౌడ్, అధ్యక్షులు చిట్యాల సంపత్ లు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద వారు మాట్లాడుతూ.. దివ్యాంగులకు ఈ పథకం అమలు పరచడంలో ప్రత్యేక చొరవ తీసుకొని, తగిన న్యాయం చేస్తే ఎంతో మేలు జరుగుతుందని, వారికి ఏ వ్యాపారం చేసుకోవాలనుకున్న వారి ఇష్టానికి తగ్గట్టుగా షాపు లు పెట్టుకోవడానికి అవకాశం కల్పించాలని కోరారు. ప్రతినెల 1 నుంచి 5 వరకు పెన్షన్ మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ దివ్యాంగుల జాయింట్ ఆక్షన్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గూడూరు దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి పిల్లి అంజయ్య, కోశాధికారి బాబు, మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. బాలమణి, ఎలక్రానిక్ మీడియా జిల్లా కన్వీనర్ జింక యాదగిరి, కార్యవర్గ సభ్యులు ముక్కపల్లి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.



సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

-మానకొండూర్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ నమిల్ల శ్రీనివాస్

నవతెలంగాణ-బెజ్జంకి



కుల,మత,వర్గ,ప్రాంత బేధం లేకుండా సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని జై భాను..జై భీమ్..జై సంవిధన్ అభియాన్ కార్యక్రమ మానకొండూర్ నియోజకవర్గ కో ఆర్డినేటర్, పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నమిల్ల శ్రీనివాస్ సూచించారు.సోమవారం మండల కేంద్రంలోని సత్యార్జునా గార్డెన్ యందు ఏర్పాటుచేసిన జై భాపు..జై భీమ్..జై సంవిధాన్ అవగాహన సదస్సుకు నమిల్ల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావించి వందేండ్లు పూర్తయిన సందర్భంగా జై భాపు..డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం 75 ఏండ్లు పూర్తవ్వడంతో జై భీమ్..సబ్బండ వర్గాల సంక్షేమానికి జై సంవిధన్ అభియాన్ కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుందని నమిల్ల శ్రీనివాస్ పార్టీ శ్రేణులకు సూచించారు. ఏఎంసీ చైర్మెన్ పులి క్రిష్ణ, మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, ఏఎంసీ వైస్ చైర్మెన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటి చైర్మెన్ జెల్లా ప్రభాకర్, మండల,అయా గ్రామాల కాంగ్రెస్ శ్రేణులు హజరయ్యారు.

సర్వమానవ సమానత్వానికి ప్రతీక రంజాన్

-దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,

-ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.

నవతెలంగాణ-రాయపోల్



సామరస్యానికి సహృద్భావానికి సర్వ మానవ సమానత్వానికి కరుణ దాతృత్వానికి ప్రతీక పవిత్ర రంజాన్ పండుగ అని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య అన్నారు. సోమవారం ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ నివాసానికి వెళ్లి రంజాన్ పర్వదినం సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ గొప్ప మాసంలో కఠోర ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని తెలిపారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని అన్నారు. అలాగే మహమ్మద్ సుల్తాన ఉమర్ దంపతులు ఎస్ఆర్ ఫౌండేషన్ తరపునా చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఇలాంటి సామాజిక సేవలు ఆ అల్లా హ్ దయవల్ల మరిన్ని చేయాలని ఆ దేవుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ మీపై ఉండాలని కోరుకున్నారు. అనంతరం సుల్తాన ఉమర్ దంపతులు వారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాయపోల్ మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్, బీఆర్ఎస్ నాయకులు ఇప్ప దయాకర్, నర్ర రాజేందర్, అఫ్జలుద్దీన్, నందు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కస్తూరిబాయ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే, నేతలు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణం చెందిన గాడి పల్లి కస్తూరిబాయి కుటుంబాన్ని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల ఆమె మృతి చెందడంతో కుటుంబ సభ్యులైన మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్‌తో పాటు అన్నదమ్ములను ఆయన పలకరించారు. మృతికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. గాడి పల్లి భాస్కర్ ను ఆయన ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ బక్కి వెంకటయ్య, బీఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.



పరామర్శించిన నేతలు

గజ్వేల్ పట్టణంలో ఇటీవల చనిపోయిన గాడిపల్లి కస్తూరిబాయి కుటుంబాన్ని సోమవారం పీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్రావు, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్‌తో పాటు పలువురు నాయకులు ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, ఆత్మ కమిటీ చైర్మెన్ మల్లారెడ్డి, నాయకులు సుభాష్ చంద్రబోస్, గోలిసంతోష్, ప్రభాకర్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

ఘనంగా గిరి కొండల్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మద్దూరు

టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మద్దూరు మాజీ జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బియ్య మహేష్ ఆధ్వర్యంలో చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చిన ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట్ట, మండలల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తున్న గిరి కొండల్ రెడ్డి, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పుల్లూరి రాజు, మండల యూత్ ప్రధాన కార్యదర్శి ఒగ్గు రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు నీరటి కిషోర్, చేర్యాల మండల నాయకులు కొండాపురం మధు, చేర్యాల మండల యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్దింటి రాకేష్, తదితరులు పాల్గొన్నారు .



ఆత్మహత్యలు వద్దు..బతికి సాధిద్దాం

-నిశ్శబ్దంగా మృత్యువుతో పోరాడుతున్న యువత

-బాగున్నగారి రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-రాయపోల్

యువత కలల ప్రపంచాన్ని ఊహించుకుంటూ ఎదుగుతున్నారు. కానీ వారి లోపల నడుస్తున్న మానసిక పోరాటాన్ని ఎవ్వరూ గమనించటం లేదు. నిత్యం ఒత్తిడితో ఉండే యువత మనస్తత్వాన్ని మనం అర్థం చేసుకోకపోతే, వారి భవిష్యత్తును కాపాడలేం. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) అధ్యయనాల ప్రకారం భారత్‌లో ప్రతి గంటకు 35 మంది యువతీయువకులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) నివేదికల ప్రకారం. 18-29 సంవత్సరాల వయస్సు గల యువతలో మరణానికి ప్రధాన కారణాల్లో ఆత్మహత్య రెండవ స్థానంలో ఉంది. అయితే, యువతను ఈ దారిలోకి నెడుతున్న అంశాలను మనం విశ్లేషించాలి.



ఆర్థిక ఇబ్బందుల ప్రభావం...

భారతదేశ యువతను మానసికంగా కుంగదీస్తున్న ప్రధాన సమస్య ఆర్థిక ఒత్తిడి. చదువుకోవడానికి తీసుకున్న విద్యా రుణాలు, నిరుద్యోగ భయం, కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాల్సిన బాధ్యత, ఇవన్నీ యువతను తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నాయి. యువతలో 30శాతం మంది ఆర్థిక ఇబ్బందుల, కారణంగా ప్రాణాలు కోల్పోయారు. ఆర్థిక ఒత్తిడి, నిరుద్యోగ భయాలతో యువత డబ్బు సంపాదించడానికి తక్షణ మార్గాలను వెతుకుతూ, ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌ల వలలో పడుతున్నారు. రమ్మీ, క్రికెట్ బెట్టింగ్, పోకర్ వంటి యాప్‌లు యువతను లాభాల ఆశతో మోసగిస్తున్నాయి.

మద్యం, మాదక ద్రవ్యాల ప్రభావం..

భారతదేశంలో మద్యం, మాదక ద్రవ్యాల వినియోగం ప్రమాదకరంగా పెరుగుతోంది. యువతల 15-30 సంవత్సరాల వయస్సు గల యువతలో 60శాతం మందికి పైగా మద్యం లేదా ఇతర మాదక ద్రవ్యాలకు బానిసలవుతున్నారు.తాత్కాలికంగా సమస్యల నుంచి తప్పించుకోవడానికి మద్యం, డ్రగ్స్ వైపు వెళ్తున్న వారు, చివరకు మానసికంగా, శారీరకంగా పూర్తిగా కుంగిపోతున్నారు. యువత ఈ వ్యసనాల నుంచి బయటపడే మార్గాన్ని కనుగొనక, మానసిక స్థిరత్వాన్ని కోల్పోయి ఆత్మహత్యల వైపు వెళ్తున్నారు.

కుటుంబ సమస్యల ప్రభావం..

కుటుంబ సమస్యలు కూడా యువత మానసిక స్థితిని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. తల్లిదండ్రుల మధ్య తరచూ గొడవలు, విడాకులు, పిల్లలపై నిర్లక్ష్యం, ఇవన్నీ పిల్లల ఎదుగుదలను దెబ్బతీస్తున్నాయి. ఒక యువకుడు లేదా యువతి ప్రాణాన్ని కోల్పోయినప్పుడు, బాధ కుటుంబానికే కాదుబీ అది సమాజం, దేశం కూలిపోయే ఓ కీలకమైన ఆస్తి. "నీ సమస్య నాకు ముఖ్యం" అని యువతకు చెప్పగలిగితేనే, వారి ప్రాణాలను కాపాడగలం. పరణనికి ప్రణగా ప్రేమించ బిడ్డలను కోల్పోయిన కుటుంబాల్లో వెలసే నిశ్శబ్ద కేకలు మళ్ళీ వినిపించకుండా, అందరం యువత శ్రేయస్సు కోసం మంచి మార్గదర్శకాలతో ముందుకు రావాల్సిన సమయం ఇది.



-వ్యాసకర్త

-భాగన్నగారి రవీందర్ రెడ్డి

-ఎం.ఏ జర్నలిజం